ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. H. 543

ఉదయం ★★★ Telephones 74212, 74343

'జ్యోత్స్న' సచిత్ర మాసపత్రిక
ప్రారంభ సంచిక వెలువడింది.
ఏజంట్లు లేనిచోట్ల ఏజంట్లు కావలెను.
చిరునామా:
రోడ్ నెం. 3. బంజారా హిల్స్,
హైదరాబాద్ - 500034.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

రు. 1,116/-లు బహుమానం
శుక్ల కేరళ హస్త సాముద్రిక జ్యోతిషుని అడ్రసు కావలెను. తెలిసినవారు దిగువ అడ్రసుకు తెలియపరచ గోర్తాను.
వి. రాఘవయ్య,
C/o దుర్గా రైస్ మిల్లు, ఫోన్ నెం. 125
గంగానమ్మపేట, తెనాలి-1,
గుంటూరు జిల్లా - ఆంధ్రప్రదేశ్.

122586

సంపుటి 13 : : సంచిక 87 | విజయవాడ, సెప్టెంబరు 27, 1972 బుధవారం | 6 పేజీలు : : 18 పైసలు (Inclusive of Excise Duty)

"దుర్భిక్ష నివారణ కార్యక్రమాలకు నిధులను వెంటనే విడుదల చేయాలి"

కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం విజ్ఞప్తి

ప్రధాని ప్రకటించిన 28 కోట్లలోను ఇప్పటికి 2 కోట్లు మాత్రమే అందినదట

జిల్లాలలో పర్యటించి తిరిగివచ్చిన ముఖ్యమంత్రి ఉన్నతోద్యోగులతో చర్చలు

("ఆంధ్రజ్యోతి" వత్తినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 26—

ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్ష నివారణ కార్యక్రమాలకు మంజూరు చేసిన 28 కోట్ల రూపాయల నిధులను వెంటనే పంపవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

దుర్భిక్ష నివారణ కార్యక్రమాలకు 28 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించినప్పటికీ కేంద్రం ఇప్పటికి రెండు కోట్ల రూపాయలు మాత్రమే విడుదల చేసినట్టు అధికార వర్గాలను విదారించగా తెలియవచ్చింది.

అయితే ఇది దుర్భిక్ష ప్రాంతాలలో సహాయ కార్యక్రమాల నిర్వహణకు అంతరాయం కలగబోదని తెలుస్తున్నది. కేంద్రం నుంచి నిధుల కోసం వేచుచూడకుండా ఈ పనులను కొనసాగిస్తున్నట్టు అధికార వర్గాలవారు చెప్పారు.

దుర్భిక్షతో గురియైనప్రాంతాలలో పర్యటించి గత రాత్రి ఇక్కడకు తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రాష్ట్రప్రభుత్వ ఉన్నతోద్యోగులతో సహాయ కార్యక్రమాల పురోగతిని గురించి చర్చించి, మరికొన్ని కార్యక్రమాలను రూపొందించారు.

ఉన్నతోద్యోగులతో ముఖ్యమంత్రి చర్చలు

శుక్రవారంనాడు ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

కేంద్రం కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేయవలసిన అవసరం గురించి కేంద్రమంత్రులకు నచ్చచెప్పడానికి వచ్చే శుక్రవారంనాడు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఢిల్లీ వెడుతున్నారు.

"మంత్రివర్గం పునర్నిర్మాణ సమస్య లేదు"

రాష్ట్ర మంత్రివర్గం పునర్నిర్మాణం గురించిన వదంతులను ముఖ్యమంత్రి ఖండించారు.

ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు శ్రీ నరసింహారావు సమాధానం చెబుతూ ప్రస్తుతం మంత్రివర్గ పునర్నిర్మాణ సమస్య లేదని అన్నారు.

ఈ విషయమై మరికొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి అయన నిరాకరించారు.

దుర్భిక్షతో గురియైనప్రాంతాలలో సహాయ కార్యక్రమాల నిర్వహణకు అంతరాయం కలగబోదని తెలుస్తున్నది. కేంద్రం నుంచి నిధుల కోసం వేచుచూడకుండా ఈ పనులను కొనసాగిస్తున్నట్టు అధికార వర్గాలవారు చెప్పారు.

ఉన్నతోద్యోగులతో ముఖ్యమంత్రి చర్చలు

శుక్రవారంనాడు ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

కేంద్రం కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేయవలసిన అవసరం గురించి కేంద్రమంత్రులకు నచ్చచెప్పడానికి వచ్చే శుక్రవారంనాడు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఢిల్లీ వెడుతున్నారు.

"మంత్రివర్గం పునర్నిర్మాణ సమస్య లేదు"

రాష్ట్ర మంత్రివర్గం పునర్నిర్మాణం గురించిన వదంతులను ముఖ్యమంత్రి ఖండించారు.

ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు శ్రీ నరసింహారావు సమాధానం చెబుతూ ప్రస్తుతం మంత్రివర్గ పునర్నిర్మాణ సమస్య లేదని అన్నారు.

ఈ విషయమై మరికొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి అయన నిరాకరించారు.

రోడ్డు ప్రమాదాలు ! రోడ్డు ప్రమాదాలు ! రోడ్డు ప్రమాదాలు !

"నిన్నటి స్కోరెంత ?" "రెండు లారీప్రమాదాలు, ఒక బాలుని మృతి, నలుగురికి గాయాలు, ఒక బస్సు దహనం...."

"ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయట. ఎందుకైనా మంచిది— మన ఇంటి అడ్రసు కాగితం జేబులో పెట్టుకుని వెళ్ళండి...."

"అయినా, ఎక్కడా చోటు లేనట్టు ఈ ట్రాఫిక్ ఐలెండులు రోడ్డు మధ్యగా కట్టడం ఏమిటి ? ఒక పక్కగా కట్టాలిగాని...."

"సార్ ! నన్ను ఎక్కడికైనా ట్రాన్స్‌ఫర్ చెయ్యండి గాని, విజయవాడకు మాత్రం వద్దు. నాలుగు కాలాలపాటు నన్నిలా బతకనివ్వండి !"

"ఈ రోడ్డు ప్రమాదాలు ఇలా జరుగుతూ పోతే, వచ్చే ఎన్నికలకి విజయవాడ జనాభా తగ్గి, అసెంబ్లీ నియోజకవర్గం ఒకటే మిగులుతుందేమో!"

తనాకా, చౌల మధ్య రెండవ దఫా చర్చలు ప్రారంభం

పీకింగ్, సెప్టెంబర్ 26— జపాన్ ప్రధాని తనాకా, చైనా ప్రధాని చౌఎన్‌లైల మధ్య రెండవదఫా సంభాషణలు స్థానిక కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నం 2-00 గంటలకు ప్రారంభమైనవి

చౌఎన్-లై జపాన్ పర్యటన

ప్రధాని చౌఎన్-లై జపాన్ పర్యటన [illegible] సంవత్సరకాలానికి ముందు సాధ్యపడ[illegible] టోక్యోలో అధికారవర్గాలవారు చెప్పారు.

[illegible] టోక్యోలో ఆతిథ్యమిచ్చిన మాజీ ప్రధాని ప్రభుత్వ అతిథి భవనంగా [illegible] 1974 మార్చిలో గా సాధ్యపడవచ్చని జపాన్ ప్రధాన కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ఆ కొత్త అతిథి భవనంలో ముందుగా ఖరారుచేసి ఏడికి నాయకుడు చౌఎన్-లై కాబోతాని ప్రధాని తనాకా చెప్పినట్టు తెలుస్తున్నది.

ఆ భవనాన్ని అతిథి భవనంగా మార్చే కార్యక్రమం 1968 డిసెంబర్‌లో ప్రారంభమైనది.

విదేశాంగ మంత్రుల చర్చలు

జపాన్ విదేశాంగ మంత్రి మసాయోషి ఒహిరా, చైనా విదేశాంగ మంత్రి చిపెంగ్‌పీలు నేడు గ్రేట్ హాల్‌లో రెండు దేశాల మధ్య మామూలు సంబంధాలు నెలకొల్పుకొనే విషయమై చర్చలు జరిపారు.

తెవాన్‌తో సహా పెక్కు సమస్యల గురించి వారిరువురూ చర్చలు జరిపారు.

ఈ చర్చల ఫలితాలను తనాకా, చౌఎన్-లైలకు తెలియజేస్తారు.

రాష్ట్రంలో దుర్భిక్ష నివారణకు రు. 50 కోట్లు

సహాయం అవసరమని ప్రధానికి ఎ. పి. సి. సి. ప్రెసిడెంట్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" వత్తినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 26—

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ఇటీవల ఢిల్లీలో ప్రధానితో సంప్రతింపులు జరిపినప్పుడు రాష్ట్రంలో దుర్భిక్ష నివారణ చర్యలకు రు. 50 కోట్లు కేటాయించాలని కోరినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రంలో కాంగ్రెసు సంస్థ వ్యవహారాలను గురించి ప్రధానితో చర్చించిన సందర్భంలో సంస్థలో వెనుకబడిన తరగతులకు, షెడ్యూలు కులాలకు దామాషా పద్ధతిన ప్రాతినిధ్యం యివ్వాలని శ్రీ ఇస్మాయిల్ సూచించారు.

శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ఢిల్లీ నుంచి నేడిక్కడకు వచ్చారు. అయన నాలుగు రోజులపాటు పర్యటనకు సామర్ల కోట వచ్చే ఒకటవ తేదీన వెడతారు.

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ కార్యకలాపాలు

ఇండియా హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26— రాజకీయ అంశాలపై ఏదోఒక పక్షం వాదాన్ని బలపరచడం వల్ల ఇండియా నేడు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థను హెచ్చరించింది.

ఇట్టిపర్యా ఈ సంస్థ మానవతా కృషిలో దాని సామర్థ్యాన్ని దెబ్బతీయగలదని ఇండియా హెచ్చరించింది.

నాగార్జునసాగర్ కాల్వల నిర్మాణం కొనసాగింపు

దుర్భిక్ష నివారణ కార్యక్రమం కింద సొమ్ము మంజూరు చేసినట్టు ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" వత్తినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 26—

దుర్భిక్ష నివారణ కార్యక్రమాల కింద మూడు లక్షలనుంచి అయిదు లక్షల రూపాయల ఖర్చుతో పూర్తికాగల మిగిలిపోయిన పనులను, ఇతర ఇరిగేషన్ పథకాలను ప్రారంభిస్తున్నారు.

నాగార్జునసాగర్ కాల్వల నిర్మాణాన్ని కొనసాగించడానికి దుర్భిక్ష నివారణ నిధులనుంచి ఇదివరకే కొంత సొమ్మును మంజూరు చేసినట్టు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు

నెల్లూరు జిల్లాలోని కణుపూరు కాల్వపైన, గండివాలెం చెరువుపైన, చిత్తూరు, కడప జిల్లాలలోని కొన్ని పథకాలపైన ప్రభుత్వం కొంత సొమ్మును వినియోగించగలదని అయన ప్రకటించారు

దుర్భిక్ష నివారణ నిధుల కేటాయింపుల గురించి తెలియచేస్తూ, ప్రతి జిల్లాకు ఇంచుమించుగా ఒక కోటి రూపాయలను కేటాయించినట్టు ముఖ్యమంత్రి చెప్పడించారు. నిర్వహించగల కార్యక్రమాలను బట్టి, అవి వర్తించగల విస్తీర్ణాన్నిబట్టి, ఎవిపాట్లు లభించగల కూలి జనాన్ని బట్టి ఈ కేటాయింపులను హెచ్చించడం జరగగలదని అయన వివరించారు.

నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలలో పురోభివృద్ధి

తాను పర్యటించిన చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలోని ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను నిర్వహించడంలో సాధించిన పురోభివృద్ధిని ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు సంతృప్తి ప్రకటించారు. తాను ఆ జిల్లాల కలెక్టర్లతో సమగ్ర చర్చలు జరిపినట్టు, సహాయ కార్యక్రమాలను అమలు జరపడంలో అక్కడక్కడ ఏమైనా వ్యత్యాసాలు వుంటే వాటిని తొలగించడానికి జిల్లా కలెక్టర్లు కృషి చేయగలరని శ్రీ నరసింహారావు తెలియజేశారు

దుర్భిక్ష పరిస్థితి తీవ్రతను గురించి చెప్పుతూ, తాను పర్యటించిన ప్రాంతాలలో పరిస్థితి అధ్వాన్నంగా వున్నప్పటికీ ఆందోళనకరంగా మాత్రం లేదని ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు చెప్పారు.

శ్రీకాకుళం జిల్లాలో తుపాను బీభత్సం గురించి పేర్కొంటూ, సహాయ కార్యక్రమాలు చురుకుగా కొనసాగుతున్నవని, వీలైతే, తుపానువల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో కూడా తాను పర్యటించగలనని శ్రీ నరసింహారావు తెలియజేశారు.

చాక దుకాణాలను తగినంతగా ఆహార ధాన్యాలను సరఫరా చేయడం లేదని, వాని రకం ఆహార ధాన్యాలు సప్లయి అవుతున్నవని చేసిన పిర్యాదుల గురించి ప్రస్తావిస్తూ, ఇది సుమ్మితమైన సమస్య అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రంలోని ఖనిజాల అన్వేషణకు కృషి

గనులశాఖ మంత్రి మదన్‌మోహన్ సూచన

("ఆంధ్రజ్యోతి" వత్తినిధి) హైదరాబాదు, సెప్టెంబర్ 26—

రాష్ట్రంలోని ఖనిజ సంపదకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు సమ్మిళితంగా అన్వేషణ కొనసాగించాలని రాష్ట్ర సాంకేతిక విద్య, గనులశాఖల మంత్రి శ్రీ ఎ. మదన్ మోహన్ విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగులు ఒక్కసారిగా పెక్కు పరకాలను ప్రారంభిస్తే అవి పూర్తికావడానికి చాల ఆలస్యమవుతుందని, దానివల్ల వారు కొన్ని పథకాలను మాత్రమే ఎన్నుకొని వాటివల్ల దృష్టిని కేంద్రీకరించాలని ఆయన సూచించారు.

రాష్ట్ర మంత్రి శ్రీ ఎ. మదన్ మోహన్ నిన్న ఇక్కడ జరిగిన రాష్ట్ర జియోలాజికల్ సర్వే కార్యక్రమాల పోడ్డుసమావేశంలో ప్రసంగిస్తూ ఈ విషయాలను తెలియచేశారు.

సమావేశానికి రాష్ట్ర పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ అవిల్ రే అధ్యక్షత వహించారు.

సమావేశంలో రాష్ట్ర సాంకేతిక విద్యా గనుల శాఖల మంత్రి శ్రీ మదన్ మోహన్ ఇంకా మాట్లాడుతూ రాష్ట్రంలోని సనపలు చాలవని మితంగాఉన్న ఖనిజ సంపద అన్వేషణ చురుకుగా కొనసాగడానికి వీలుగా రాష్ట్ర బడ్జెట్‌లో గనులు జియాలజి శాఖకు ఎక్కువ నిధులు మంజూరుచేయవలసిన అవసరం వుందని చూస్తానన్నారు. ఈ విధంగా రాష్ట్రంలో గనుల అభివృద్ధి కార్యక్రమం విస్తృతంగా కొనసాగించడం జరుగుతుందన్నారు.

రాష్ట్రంలోని ఖనిజ సంపద అన్వేషణకు కోటి రూపాయల ఖర్చుతో ఒక కార్యక్రమాన్ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఈ సంవత్సరంలో ప్రారంభిస్తాయని ఈ కార్యక్రమాన్ని బరార్ చేయడం కూడా జరిగిందని మంత్రి శ్రీ మదన్ మోహన్ నేడు ఇక్కడ వెల్లడించారు.

రాష్ట్ర జియోలాజికల్ సర్వే కార్యక్ర

(మిగతా 3 వ పేజీలో)

నాగార్జునసాగర్ రిజర్వాయర్ నీటిమట్టం

హైదరాబాద్, సెప్టెంబరు 26— నాగార్జునసాగర్ రిజర్వాయరు నీటిమట్టం మొన్న 551.60 మిల్లీమీటర్లు వున్నది.

హనోయ్ పతనధులతో కిసింజర్ చర్చ

పారిస్‌లో రహస్య సమావేశం

వాషింగ్టన్, సెప్టెంబర్ 26— ప్రెసిడెంట్ నిక్సన్ ప్రత్యేక సలహాదారు హెన్రీ కిసింజర్ నేడు పారిస్‌లో ఉత్తర వియత్నాం ప్రతినిధి లెదుక్ థోను కలుసుకొనునున్నట్టు వైట్ హౌస్ ప్రకటించింది.

ఈ సమావేశంలో పారిస్ శాంతి సంప్రతింపులలో ఉత్తర వియత్నాం ప్రతినిధి క్వియన్ థుయేకూడా పాల్గొంటారు.

ఈ సమావేశం గురించి తాను ఎట్టి వివరాలను ప్రకటించదలచలేదని, ఈ మేరకు ఉత్తర వియత్నాంతో ఒప్పందం వున్నదని వైట్ హౌస్ ప్రతినిధి అన్నారు.

ఉత్తర వియత్నాం, అమెరికాల మధ్య రహస్య సంప్రతింపులలో ఇంతవరకు 17 సమావేశాలు రహస్యంగా జరిగాయి. ఇది 18 వ సమావేశం.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26— ఇక్కడ అక్టోబర్ మూడవ వారపు తేదీలలో జరగవలసిన కాంగ్రెసు సోషలిస్టు రాష్ట్రావరణ పదస్సు జాతీయ వ్యవస్థాపక సమావేశం వాయిదాపడింది. ఈ సమావేశానికి నవంబరు తేదీలు తర్వాత ప్రకటితమౌతాయి.

హైదరాబాదులో చిన్న ఉక్కు ఫ్యాక్టరీ

రెండునెలలలో ఏర్పాటు: లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" వత్తినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 26—

ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్, జాతీయ లోహ పరిశోధనా సంస్థ సహకారంతో రాష్ట్రంలో రెండు నెలలలోనే ఒక చిన్నతరహా ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నది.

రాష్ట్ర లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడు సి. మాధవరెడ్డి ఈ విషయాన్ని నేడు ఇక్కడ వెల్లడించారు.

చిన్నతరహాసు చెందిన ఈ ఉక్కు ఫ్యాక్టరీని హైదరాబాదులో ఏర్పాటుచేయడం జరుగుతుందని అయన చెప్పారు.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి 15 లక్షల రూపాయల నుంచి 16 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని అయన పేర్కొన్నారు.

ఫ్యాక్టరీకి అవసరమయ్యే అక్సిజన్‌ను హైదరాబాద్‌లోని రీజనల్ రిసెర్చి లేబొరేటరీ వారు సరఫరా చేస్తారని శ్రీ మాధవరెడ్డి తెలియజేశారు. లఘు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఈ ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పేందుకు నిశ్చయించడానికి గల కారణాలను అయన వివరించారు.

యాత్రా సంస్థను నడుపుతున్న 26 సంవత్సరాల యువకుని మోసాలు చేసిన నేరంపై సెప్టెంబర్ 24 వ తేదీన అరెస్టు చేసినట్టు పుచ్చేరి వార్త.

విజయవాడ ప్రాంతవాసుల చక్కెర వ్యాధిగ్రస్తులకు (డయాబెటిస్) శుభవార్త.
విజయవాడలో శ్రీ ఎస్. ఎం. కౌద్రి క్యాంపు చక్కెర వ్యాధిగ్రస్తుల కోరికపై హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ ఎస్. ఎం. కౌద్రి ఇప్పుడు విజయవాడలో మకాం చేస్తున్నారు. చక్కెర వ్యాధిగ్రస్తులు శ్రీ ఎస్. ఎం. కౌద్రి సంప్రదాయపద్ధతి వస్తున్న మహత్తర విధానముతో నూతనశక్తిని, జీవితమును పొందండి. అన్నం, పండ్లవార నిషేధములేదు. ఈ అవకాశమును జారవిడువకండి.
ఎస్. ఎం కౌద్రి, మోడరన్ కేఫ్, గవర్నరుపేట, విజయవాడ-2.
ఎం ఎస్. పాషా, మేనేజర్,
సంప్రతించుటకు వేళలు : ఉ॥ గం. 9-00 నుంచి మ॥ 1 గం. సా॥ 4 గం. నుంచి రాత్రి 7 గం. వరకు

తెలుగు, ఇంగ్లీషులలో
ల్యాండ్ సీలింగు చట్టము
(రూల్సు, నోటిఫికేషనులు, వ్యాఖ్యలతో సహా)
మండలాయత్ మజ్లిస్ కేషన్స్ (రిజిష్టర్డు ఆఫీసు)
హైకోర్టు ఎదురుగా - హైదరాబాదు. 2
పది ఎకరముల భూమిగల ప్రతి కుటుంబమునకు, గ్రామాధికారుల కందరకు ఈ గ్రంథము తక్షణావసరము. మీ ఆస్తులను సంరక్షించుకొనుటకు ఈ గ్రంథము మిక్కిలిగా తోడ్పడును.
(ఫోను : 52870)

సెప్టెంబరు 29 వస్తున్నాడు!
దారీ తెన్నులేని ఎడారిలో "నా" అన్నవాళ్ళకోసం కలవరిస్తూ కన్న వారినీ, కళ్లనూ పోగొట్టుకున్న ఒక పసివాడి జాతిగద్ద—
శ్రీలక్ష్మీ పిక్చర్స్
పాపం పసివాడు
నిర్మాత: నిరామచంద్రరావు దర్శకత్వం: ఎ. పూర్ణచంద్రరావు సంగీతం: సత్యం
లక్ష్మీ పిలిచి చిత్రి

1972 సెప్టెంబర్ 27 బుధవారం
శ్రీ పరీధావినామ సంవత్సర భాద్రపద బహుళ పంచమి
పంచమి: సా॥ 6–10 కృత్తిక: సా॥ 4–29
శేష వర్జ్యం: ఉ॥ 7–00

* * * *

1972 సెప్టెంబర్ 28 గురువారం
శ్రీ పరీధావినామ సంవత్సర భాద్రపద బహుళ షష్ఠి
షష్ఠి: వు॥ 3–40 రోహిణి: వు॥ 2–43
వర్జ్యం: ఉ॥ 7–17 నుంచి 8–46 వరకు
.. రా॥ 8–50 .. 10–21 ..

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

కొన్ని ప్రశ్నలు

ఒక బడిపంతులు "నీకు తిండైనా పెట్టలేక పోతున్నాను; చదువేమి చెప్పిస్తాను?" అని కుమారుని ఇంటిలో కూర్చోబెట్టించాడట.

ఒక పంతులు అమ్మకానికి మరేమీ లేక పెండ్లాము మెడలోని పుస్తెను తెగనమ్ముకున్నాడట.

ఒక పంతులమ్మ ఇంటిలో గల సమస్తాన్ని తాకట్టుపెట్టి, నెలకు రూపాయికి పాతిక పైసల వడ్డీతో పుచ్చుకున్న అప్పులో సంసారాన్ని గడుపుకుంటున్నదట.

ఒక పంతులు హరిజనవాడలో భిక్షాటనకు బయలుదేరాడట.

—ఇవి పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం మునిసిపల్ టీచర్లలో కొందరి కడగండ్లు. ఈ మునిసిపల్ టీచర్లు మొత్తం 140 మంది తరతమ భేదాలతో ఇంతటి దైన్యస్థితిలో పడిపోవడంలో అబ్బురం లేదు. సెప్టెంబర్ మరి కొద్దిరోజులలో ముగిసిపోనుండగా, వారికి ఏప్రిల్‌నుంచి జీతాలు ముట్టనే లేదు. ఎవరికి చెప్పుకున్నా, ఎంత మొత్తుకున్నా లాభం లేక, చివరికి ఆ రేడు వారాలక్రితం సమ్మె ప్రారంభించారు.

వారిపట్ల సానుభూతితో అయిదుగురు కౌన్సిలర్స్ తమ పదవులకు రాజీనామా పెట్టారు. ఏదో ఒక విధంగా త్వరలో సమస్యను పరిష్కరించకపోతే, మూక ఉమ్మడిగా రాజీనామా పెడతామని మునిసిపల్ కౌన్సిల్‌లో తీర్మానించారు. పురజనులు తమ సానుభూతి ప్రదర్శనకోసం ఒక రోజుపాటు హర్తాళ్ కొనసాగించారు.

ఇంత జరిగినా—జరుగుతున్నా—ప్రభుత్వం ఎంతమాత్రం పట్టించుకొనడం లేదు. అది చెల్లించవలసిన గ్రాంటులను సకాలంలోగాని, పూర్తిగాగాని చెల్లించకపోయినందునే టీచర్ల జీతాలను బకాయిపెట్టడం జరుగుతున్నదని అంటున్నారు. ఇది కేవలం ఒక నర్సాపురంలోనే కాక, దాదాపు ప్రతి మునిసిపాలిటీలో జరుగుతున్నది. ఈ ఘోర పరిస్థితి మరి ఎంత కాలంపాటు కొనసాగాలి? దీనికి పరిష్కార మార్గం లేదా?

గత్యంతరం లేక నర్సాపురం ఉపాధ్యాయులు రెండు, మూడు రోజులుగా ఊరులో చందాలకు బయలుదేరినారట. బియ్యం, బట్టలు, రొక్కం పోగుచేసుకొంటున్నారట. ఇదే స్థితికి తక్కిన పట్టణాలలోని ఉపాధ్యాయులు రావలెనా? అంతవరకు ప్రభుత్వం కదలదా?

ఒక వైపున విద్యాభివృద్ధి జరగాలని అంటున్నారు. అందుకు పెద్ద పెద్ద పథకాలను వేస్తున్నారు. మరొకవైపున ఇప్పుడున్న పాఠశాలలలోని ఉపాధ్యాయులకే వేతనాలు సరిగా ముట్టజెప్పడంలేదు. అయినప్పుడు, విద్యాభివృద్ధి ఏ విధంగా జరుగుతుంది? ప్రభుత్వం పథకాలు చిత్తశుద్ధితో కూడినవన్న నమ్మకం ఏ విధంగా కుదురుకొంటుంది?

మునిసిపల్ పరిపాలనలోని కొన్ని లోపాలు సయితం ఉపాధ్యాయుల ప్రస్తుత దయనీయస్థితికి కొంతవరకు కారణం కావచ్చు. దీన్ని మేము కాదనము. కాని, ఈ లోపాలను సరిదిద్దడం ప్రభుత్వం ధర్మంకాదా?

ఈ లోపాలేవో తెలుసుకొనడానికి, వీటిని తొలగించడానికి మార్గాలేవో తెలుసుకొనడానికి ప్రభుత్వం నరసింహం కమిటీని నియమించింది. ఆ కమిటీ నివేదిక ప్రభుత్వానికిచేరింది. అయినా, అందుపై ప్రభుత్వం ఎందుకు చర్య గైకొనడంలేదు? పురపాలక సంఘాలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు—వాటి యాజమాన్యం కిందవున్న పాఠశాలలలోని ఉపాధ్యాయుల జీతాలలో కొంత భాగాన్నికాక, నూటికి నూరు పాళ్ళు ప్రభుత్వం గ్రాంట్ల రూపంలో చెల్లించాలని ఈ కమిటీ చేసిన సిఫారసును ప్రభుత్వం పరిశీలిస్తున్నదా? అయితే, అది ఏమి నిర్ణయం చేసింది, లేదా చేయబోతున్నది?

ఈనాడు రాష్ట్రంలో పెట్రోల్ల ప్రకృతి కల్పించిన దుర్భిక్షం పుండనే వున్నది! ప్రభుత్వం కల్పిస్తున్న దుర్భిక్షం ఇందుకు జరగాపలెనా?

ఎం. కె. ముత్తు వ్యవహారం

డి. ఎం. కె. సభ్యులకు శ్రీ కరుణానిధి విజ్ఞప్తి

మద్రాసు, సెప్టెంబర్ 26— తమిళనాడు ముఖ్యమంత్రి, డి. ఎం. కె. అధ్యక్షుడు అయిన శ్రీ ఎం. కరుణానిధి తన బావమరిదైన సినీనటుడు శ్రీ ఎం. కె. ముత్తు పార్టీ రాజకీయాలలోకి దింపరాదని తన సహచరులకు నిన్న విజ్ఞప్తి చేశారు.

ఎం. కె. ముత్తు అభిమానుల సంఘాలు వివాదాస్పదమైనవిగా మారినందున వాటిని రద్దు చేయాలని శ్రీ కరుణానిధి తన పార్టీ సభ్యులను కోరారు.

శ్రీ ముత్తు తన నటనాకౌశలంతోనే కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుకోవలసి వుంటుందని, తనకు అభిమాన పాత్రమైన రంగంలో సేవ చేయడాన్ని ఆయనకు విడిచిపెట్టి, వివాదాస్పదమైన పార్టీ రాజకీయాలకు ఆయనను ఒక అంశంగా చేయడాన్ని విరమించాలని తన సన్నిహితులను శ్రీ కరుణానిధి కోరారు.

మైసూరులోని అన్ని మునిసిపాలిటీలలో, పెద్ద పట్టణాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల జీవన పరిస్థితుల గురించి పరిశీలించే నిమిత్తం శ్రీ బి. పి. డి. సాలప్ప అధ్యక్షుడుగా ఒక కమిటీని రాష్ట్రప్రభుత్వం నియమించినట్టు బెంగుళూరు వార్త.

వంశధార వరదలలో చిక్కుకున్న గ్రామాలలో విస్తృత సహాయ చర్యలు

మూడు తాలూకాలలో పేదలకు బియ్యం పంపిణీకి శ్రీకాకుళం కలెక్టరు ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) శ్రీకాకుళం, సెప్టెంబరు 26—

కళింగపట్టణం నుంచి గునుపూడి వరకు వంశధార వరద పరిస్థితి జిల్లా కలెక్టరు శ్రీ కె. పురుషోత్తమనాయుడు, అడ్మిరల్ కృష్ణన్ విమానంద్వారా మొన్న పరిశీలించారు.

కొన్ని ప్రాంతాలలో వంశధారకు అటు నిటు మూడు మైళ్ళ విస్తీర్ణంలో నీరు కనిపిస్తున్నది. పెక్కుగ్రామాలు, విశాలమైన భూమి నీటమునిగి వున్నది.

మహేంద్రతనయ, వంశధార నదులు కలిసి విపరీతమైన వీరత్వం సృష్టించాయి. కొత్తూరు, లక్ష్మీనర్సింపేట మధ్య విస్తృత ప్రాంతం జలమయమై వున్నది. ఈ ప్రాంతమంతా పెద్ద జలాశయంగా కనిపిస్తున్నది.

మొన్న నౌకాదళంవారు డింగీలలో జల మధ్యంలో వున్న గ్రామాలను చూచి, గ్రామస్థులను పరామర్శించి వచ్చారు.

ఈ గ్రామాలలో అవాంఛనీయ సంఘటన జరగనప్పటికి. పెక్కు ఇళ్ళు కూలిపోయినవని. పశువులు చాల కొట్టుకుపోయినవని నీరు తెలిపారు. గ్రామాలను చూసిరావడానికి నియమితులైన బెన్నవారుకూడా గ్రామస్థులు సురక్షితంగా వున్నట్టు చెప్పారు.

కలెక్టర్ శ్రీ పురుషోత్తమనాయుడు కమాండర్ శ్రీ రత్నతో కలసి మొదుగులనుక మిరియపల్లిచూసి వచ్చారు.

సెక్కలి సబ్-కలెక్టర్ శ్రీ ఎ. కె. రూ, పోలీసు సూపరింటెండెంటు శ్రీ ప్రభాకర రావు హీర మండలం, కొత్తూరు ప్రాంతాలు సందర్శించారు.

ప్రజలు సురక్షితంగా వున్నారు. కాని, పంటలకు తీవ్రమైన నష్టం సంభవించినట్టు వీరు చెప్పారు. వరద నీటి మధ్యవున్న గ్రామాలకు ఆహారం ప్యాకెట్లు పడవల ద్వారా సమకూర్చుతున్నారు.

వైద్య సహాయక దళాలు మారుమూల గ్రామాలలో చురుకుగా పనిచేస్తున్నాయి.

సుమారు 20 గ్రామాలలో ఓకటి, రెండు రోజులపాటు విమానాల నుంచి ఆహార పదార్థాలు జారవిడవ వలసిన అవసరం వున్నట్టు కనబడుతున్నది.

వరద బాధితులకు, పేదవర్గాలకు బియ్యం పంపిణీ చేయాలని కలెక్టర్ శ్రీ పురుషోత్తమనాయుడు పాతపట్టణం, శ్రీకాకుళం, నరసన్నపేట, తహసీల్దారులకు, హీర మండలం డిప్యూటీ తహసీల్దార్‌కు ఆదేశించారు.

శనివారం, ఆదివారం కూడా వంశధార పొంగి పొరలుతున్నది. మొత్తం 15 వేల ఎకరాల భూమి నీటమునిగింది. పరి పంటకు దీనివల్ల పెద్ద నష్టం సంభవించవచ్చునని భయపడుతున్నారు.

20 గ్రామాలు జలం మధ్యలో వున్నవి. ఈ గ్రామాలకు ఇతర ప్రపంచంతో సంబంధం లేదు.

పర్లిపేట, గోవిందపురం, తోలం, తాళసముద్రం, కొర్లివలస, చెన్నపురం, కామేశ్వరిపేట, వి. ఎన్. పురం, పోతయ్యవలస, మండపం గ్రామాలను బాగా చేయందారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చారు.

నరసన్నపేట, శ్రీకాకుళం పట్టణాల మధ్య రాకపోకలు నిలిచిపోయినవి.

గ్రాండ్ ట్రంక్‌రోడ్డు దవాడి, సింగుపురం మధ్య వరద నీటిలో మునిగిపోయింది.

రెవెన్యూశాఖ, పోలీసుశాఖ, బ్లాక్ ఉద్యోగులు అవసరమైన చర్యలు గైకొంటున్నారు.

ఇథియోపియా, టాంజానియా, జాంబియాల పర్యటనకు వెడుతున్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి న్యూఢిల్లీ విమానాశ్రయంలో ప్రధాని ఇందిరా గాంధి, ఉపరాష్ట్రపతి శ్రీ పాథక్ ప్రభృతులు వీడ్కోలు చెబుతున్న దృశ్యం

ఇండియా, అమెరికా మధ్య త్వరలో సత్సంబంధాలు

శ్రీ వై. బి. చవాన్, జాన్ ఇర్విన్‌ల ఆశాభావం

వాషింగ్టన్, సెప్టెంబరు 26—

ఇండియా, అమెరికాల మధ్య ప్రస్తుతం విబేధాలు వున్నప్పటికీ రానున్న సంవత్సరాలలో రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడగలవన్న ఆశాభావాన్ని ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్, అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రి జాన్ ఇర్విన్‌లు వ్యక్తం చేశారు.

భారత రాయబారి శ్రీ ఎల్. కె. ఝా నిన్న శ్రీ చవాన్ గౌరవార్థం తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విందులో శ్రీ చవాన్, ఇర్విన్‌లు చేసిన ప్రసంగాలలో ఈ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఈ విందుకు నిక్సన్ మంత్రివర్గం సభ్యులు కొంతమంది, అమెరికన్ కాంగ్రెసు సభ్యులు, ఇండియా శ్రేయోభిలాషులు, రాయబారులు, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ సమావేశాలకు వచ్చిన మంత్రులు హాజరైనారు.

ఈ విందులో ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రసంగిస్తూ గతంలో ఇండియా అభివృద్ధికి అమెరికా చేసిన సహాయాన్ని తాము గుర్తించామని అన్నారు.

ఇండియా, అమెరికాల మధ్య సంబంధాలు ప్రస్తుతం అంత సాఫీగాలేవని, ఒక విదేశం విదేశీ సంబంధాలలో ఆర్థిక పరిస్థితి కంటె అత్యంత ప్రధానమైనవి చాలా వుంటాయని శ్రీ చవాన్ ఉద్ఘాటించారు.

రెండుదేశాల మధ్య మౌలికఅవగాహనకు తగు ప్రాతిపదిక కలదని అమెరికా మంత్రి శ్రీ ఇర్విన్ అన్నారు. ప్రస్తుతం కొన్ని ఒడిదొడుకులు వున్నప్పటికి భవిష్యత్తులో ఇండియా—అమెరికా సంబంధాలు ఎంతస్థాయి గౌరవం ప్రాతిపదికగా వుండగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఇండియాకు అత్యంత ప్రధానమైన అంశాలపై విబేధాలు ఏర్పడినవని, అయితే వాటిని గురించి ప్రస్తావించడానికి ఇది తగు సమయం కాదని శ్రీ చవాన్ ఉద్ఘాటించారు. అయితే ప్రస్తుతం ఇండియా—అమెరికన్ సంబంధాలు బాగా దెబ్బతిన్నవని, అంత మాత్రాన రెండు దేశాలు గతానికి బందీలుగా వుండవలసిన అవసరం లేదని, భవిష్యత్తు ఆశాజనకంగా వుండగలదని ఆశింపవచ్చునని శ్రీ చవాన్ అన్నారు.

ఈ సందర్భంలో శ్రీ చవాన్ అమెరికన్ పత్రిక "ఫారిన్ అఫైర్"లో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వ్రాసిన వ్యాసాన్ని ఉటంకించారు.

ఆమె ఆ వ్యాసంలో ఏ దేశంలోను శాశ్వత శత్రుత్వం వుండాలన్న విషయంలో ఇండియాకు విశ్వాసంలేదని, ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకొనడంలో ఇండియాకు విశ్వాసం కలదని చేర్కొన్నారు.

ఉపఖండంలో ఏదేశ పరిస్థితిని మెరుగుపరిచడానికి, శాంతి స్థాపనకు ఇండియా శాయశక్తులా కృషిచేస్తున్నదని శ్రీ చవాన్ ఉద్ఘాటించారు.

ప్రపంచ దేశాలమధ్య సంబంధాలలో ఇండియా అవలంబిస్తున్న విధానాలను అమెరికా లోగడ ప్రశంసించినదని శ్రీ చవాన్ అన్నారు.

"శాంతియుత సహజీవన విధానాన్ని అమెరికా అంగీకరించారు. అలీన విధానంలో హేతువాదాన్ని ప్రశంసించారు. అగ్రరాజ్యాలుదక్షిణాసియాలో పోటీకి కలిగించుకొనరాదన్న ఇండియా వాదానికి ఇప్పుడిప్పుడే గుర్తింపు లభిస్తున్నది." అని శ్రీ చవాన్ ఉద్ఘాటించారు.

ఇండియా, అమెరికాలు పక్కు ఏడు యాలకు ఒకే విధమైన ప్రాధాన్యమిస్తున్నాయని, రెండుదేశాలు ప్రజాస్వామ్య వ్యవస్థను అంకితమైనవన్న విషయం తిరుగులేని వాస్తవమని భారత ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

అమెరికా రాజ్యాంగంలోని పెక్కుఅంశాలను భారత రాజ్యాంగంలో చేర్చడం జరిగిందని ఆయన చెప్పారు.

"రానున్న సంవత్సరాలలో రెండుదేశాల మధ్య సంబంధాలు మరింత మెరుగుపడగలవని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను" అని శ్రీ చవాన్ చెప్పారు.

శ్రీ ఇర్విన్ ప్రసంగం

అమెరికా విదేశాంగశాఖ సహాయ మంత్రి ఇర్విన్ ప్రసంగిస్తూ భారత స్వాతంత్ర్య రజతోత్సవాలలో తాను పాల్గొనగలగడం తన అదృష్టమని అన్నారు.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గురించి ఆయన ప్రస్తావించి ఇండియా స్వాతంత్ర్యం పొందిన మొదటి 25 సంవత్సరాలలోను పెక్కు సమస్యలను ఎదుర్కొన్నదని, అయితే అభివృద్ధి సాధించినదని ఇర్విన్ పేర్కొన్నారు.

భారత స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా భారత రాష్ట్రపతి శ్రీ గిరికి ప్రెసిడెంట్ నిక్సన్ పంపిన సందేశాన్ని ఇర్విన్ ఉదహరించారు.

ఇండియా అన్ని చిక్కులను అధిగమించి ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలలో ఒక సముచిత స్థానాన్ని సంపాదించుకొన్నదని, ఆర్థిక, సాంఘిక ప్రగతిని సాధించడంలో భారత ప్రజలు చేసినకృషి ప్రపంచ ప్రజల మన్ననలను పొందినదని రాష్ట్రపతి శ్రీ గిరికి పంపిన సందేశంలో ప్రెసిడెంట్ నిక్సన్ పేర్కొన్నారు.

ఇర్విన్ ఇంకా ఇలా అన్నారు:

"మన రెండుదేశాల మధ్య సంబంధాలలో హెచ్చుతగ్గులు వున్నాయి. అయితే మన దృష్టి ఎల్లప్పుడూ దీర్ఘకాలిక ప్రయోజనాలపై మాత్రమే వుంది. నెహ్రూ చెప్పినట్టు రెండుదేశాలు పరస్పరం అవగాహన చేసుకొనడం, ఏబేధాలు వచ్చినప్పుడుకూడా ఇతరుల దృక్పథాన్ని అర్థం చేసుకొనడం అవసరం. ఇండియా, అమెరికాల మధ్య ఏబేధాలు ఏమైనా వున్నట్లు కానవచ్చినా, రెండు దేశాల మధ్య పెక్కు అంశాలపై ఏకీభావం వుంది."

బ్రిటన్‌తో ఇండియా వాణిజ్యం సమస్యలు

కామన్‌మార్కెట్‌లో లండన్ ప్రవేశం పిదప ఫలితాలగురించి రిప్పన్ ఆశాభావం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22—

బ్రిటన్ వచ్చే జనవరినుంచి యూరప్ కామన్ మార్కెట్‌లో సభ్య దేశంగా చేరిన పిమ్మట ఇండియాకు ఎదురయ్యే వాణిజ్య సమస్యలకు తగిన పరిష్కారం కుదరగలదనే ఆశిస్తున్నానని యూరోపియన్ కామన్ మార్కెట్ వ్యవహారాల మంత్రి జాఫ్రీరిప్పన్ నిన్న చెప్పారు.

భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన అనంతరం రిప్పన్ పత్రికలవారితో మాట్లాడుతూ పై విషయం చెప్పారు.

కామన్ మార్కెట్ విస్తృతంకావడంవల్ల సరకుల వాణిజ్యానికి సంబంధించి తలెత్తే సమస్యల స్వభావం, ప్రభావం గురించి చర్చించినట్టు ఆయన చెప్పారు.

జూట్, తోళ్ళ సరకులవంటి సరకుల కోసం "ద్వైపాక్షికంగాకాని లేదా ఇతర దేశాలతోకాని" ఒప్పందాలు కుదుర్చుకొనేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు రిప్పన్ చెప్పారు.

పెంట్నేమాత్రం బ్రిటన్‌తో ఇండియా వాణిజ్యం నెరపడంలో ఎట్టి చిక్కులు ఏర్పడబోవని మంత్రి హామీ యిచ్చారు. 1974 జనవరి ఒకటవ తేదీవరకు టారిఫ్‌లో మార్పు వుండబోదని ఆయన అన్నారు.

అప్పటికి జూట్, తోళ్ళసరుకులు, పొగాకు సంబంధించిన సమస్యలకు కొన్ని పరిష్కార మార్గాలు కూడా కుదిరవచ్చునని ఆయన ఆశాభావం ప్రకటించారు.

జూట్ సరకుల విషయమై ఇండియాతో కుదుర్చుకునే ఏ ఒప్పందమైనా బంగ్లాదేశ్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అనుసరించి వుండాలని అన్నారు.

దక్షిణ కొరియా ప్రధానిలో శ్రీ టి. జి. స్వెల్ భేటీ

నిడాలా, సెప్టెంబర్ 26— లోకసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ టి. జి. స్వెల్ నేడిక్కడ దక్షిణ కొరియా ప్రధాని కిమ్‌జాంగ్ పిల్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.

రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితులు

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆందోళన

హైదరాబాద్, సెప్టెంబర్ 26— రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితుల గురించిన వారిలపట్ల ఫైనాన్స్ కమిషన్ చెయిర్మన్ శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఆందోళన వెలిబుచ్చారు.

ప్రజానాయకులు, ముఖ్యంగా కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు తమతమ ప్రాంతాలకు వెళ్ళి సామాన్యులకు ఆహారపరపరాలు, దుర్భిక్ష నివారణ కార్యక్రమాలలో తగిన చేతనాలు లభించేటట్టు చూడాలని ఆయన సూచించారు.

దుర్భిక్ష బాధితులకు ధైర్యస్థయిర్యాలు సమకూర్చే నిమిత్తం కేంద్రం ఇచ్చిన సొమ్మును ప్రయోజనవంతంగా త్వరగా వినియోగించాలని ఆయన పేర్కొన్నారు.

ఫైనాన్స్ కమిషన్ కార్యక్రమం

అరవ ఫైనాన్స్ కమిషన్ తాత్కాలిక నివేదిక ప్రకటించబోదని ఆయన విపరించారు.

పూర్తి నివేదికను ప్రభుత్వం నిర్ణయించిన వ్యవధి 1973 అక్టోబర్ లోగా రాష్ట్రపతికి సమర్పించగలదని ఆయన చెప్పారు.

ప్రజ్ఞావళికి సహకారంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పెమొరాండమ్స్ ఈ సంవత్సరం అక్టోబర్‌లోగా అందుతాయన్న ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

మార్చినెల బడ్జెట్ నెలకావడం వల్ల అనెలలో కమిషన్ రాష్ట్రాలలో పర్యటించబోదని శ్రీ రెడ్డి చెప్పారు.

నివేదిక సమర్పించడానికి గడువు పొడిగించాలని అడగబోమని ఆయన స్పష్టం చేశారు.

కమిషన్ నవంబర్‌నుంచి రాష్ట్రాలలో పర్యటిస్తుందని ఆయన చెప్పారు.

హౌస్ సర్జన్ల సమ్మె

(1 వ పేజీ తరువాయి)

తున్నాడు. వారి కోరికలలో కొన్నింటిని ప్రభుత్వం అంగీకరించినా, ఇంతవరకు అమలు జరుపలేదు. ఈ మేరకు కొన్ని వారాల క్రితం ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు ఒక విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగింది. సెప్టెంబర్ 25 వ తేదీ లోపల తగు నిర్ణయాలు ప్రభుత్వం నుంచి రానిచో సమ్మె ప్రారంభించనున్నట్టు కూడా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఇంటర్నగరాలలో తమ సమ్మె నూటికి నూరుపాళ్ళు విజయవంతమైనట్టు వైద్య విద్యార్థుల సంఘం ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

కొత్త రోగులను చేర్చుకునే విభాగంలో, అవరేవన్ విభాగంలోను ప్రతి రోజు ఒక ప్రధాన డాక్టరు, ఇద్దరు సహాయ డాక్టర్లు, అయిదుగురు పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు, ఎనిమిదిమంది హౌస్‌సర్జన్లు మొత్తం 17 మంది ఎనిచేసేవారు. కాని, సమ్మెమూలంగా నేడు కేవలం ముగ్గురు డాక్టర్లు మాత్రమే రోగులను పరీక్షిస్తున్నారు.

ఔట్ పేషెంట్లుగా రోజుకు కొత్తవారే 400 మంది రోగులు వస్తారట. వీరిని చూచేందుకుకూడా నేడు ముగ్గురు డాక్టర్లు మాత్రమే వుండడంవల్ల, రోజూ 10–30 గంటలకల్లా అయిపోయే పరీక్ష 12 గంటలకు కూడా పూర్తికాలేదు.

ఆస్పత్రులలో చికిత్సకుచేరిన రోగులకు ఇంజక్షన్లు, గ్లూకోజ్ ఎక్కించడం తదితర పరిపోషణ కార్యక్రమాలను నేడు నర్సులు, నర్సింగ్ విద్యార్థినులు చేస్తున్నారు. ఈ పనులు రోజూ హౌస్ సర్జన్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు చేసేవారు.

నర్సులు ఇంజెక్షనులు ఇవ్వకూడదని ప్రభుత్వ నిబంధన కూడా ఒకటి వున్నది.

హౌస్ సర్జన్ల కన్నా పై హోదాకల డాక్టర్లు మాత్రమే రక్త పరీక్ష చేయడం, తగిన రక్తం ఎన్నికచేయవలసి వుండగా, సమ్మెవల్ల ఆ పనులను నర్సులే నిర్వహిస్తున్నారు.

రోగులకు డ్రెసింగ్ చేసే కార్యక్రమాలను వార్డు బాయిస్ చూస్తున్నారు.

నాల్గవ సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థుల నుంచి కూడా సహాయం తీసుకొనడం జరుగుతున్నది. ఇది అనుపత్రి నియమాలకు కూడా విరుద్ధం.

మెట్ట వ్యవసాయం ద్వారా ఇతోధికంగా ఉత్పత్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26—

మెట్ట భూములలో వ్యవసాయోత్పత్తులు ఇతోధికం చేసేందుకు పెక్కు కొత్త ప్రయోగాలుచేసి, వాటికి ప్రాచుర్యం కల్పించడం అన్నది— నేడు భారత వ్యవసాయ శాస్త్ర నిపుణులు ఎదుర్కొంటున్న తాజా సవాలు అని కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ షేర్‌సింగ్ నేడిక్కడ అన్నారు.

మెట్ట భూముల సాగు పరిశోధన, అభివృద్ధి విషయాలపై ఏర్పాటు చేసిన అఖిల భారత సమస్యలో మాట్లాడుతూ శ్రీ షేర్ సింగ్ పైవిధంగా అన్నారు.

దేశంలో దారిద్ర్యం నిర్మూలన ఒక జాతీయ కర్తవ్యంగా ప్రత్యేక ప్రాధాన్యంతో తలపెట్టి వున్నందున మెట్టసాగు అభివృద్ధి అనేది అగ్రస్థానంలో వున్న జాతీయ పథకం అని శ్రీ షేర్‌సింగ్ అన్నారు.

ఇటీవలి సంవత్సరాలలో దేశం మాగాణి సాగులో తన విజయాలు సాధించివున్నదని అన్నారు.

దేశంలో లక్ష్యమయ్యే ఇరిగేషన్ పనులు అన్నింటిని వినియోగంలోకి తెచ్చుకున్నప్పటికీ, మొత్తం సాగు భూమిలో 60 శాతం అప్పటికీ వేరు పెరుగుదలకోసం ప్రధానంగా వర్షాలపైనే ఆధారపడవలసి వుంటుందని ఆయన అన్నారు. సుమారు ఇలాంటి భూమి పది కోట్ల పది లక్షల హెక్టార్లు వుంటుంది.

ఇటీవల వర్షబుతువు అలస్యమైనందున పెక్కుచోట్ల పంటలు దెబ్బతిని పోయినందున, దేశంలోని అన్ని రాష్ట్రాలను మెట్ట సాగు అభివృద్ధికి సమానా పథకాలు కేంద్ర వ్యవసాయ శాఖ రూపొందించింది.

ఈ పథకాలను ప్రముఖ వ్యవసాయశాస్త్ర నిపుణులు, పథకాల నిర్వహణకు సంబంధించిన అధికారుల ఇప్పుడు తుది మెరుగులు దిద్దుతున్నారు.

దినవాక్యం

గుంటూరు–పెదపాలెం బస్

గుంటూరునుంచి పెదపాలెం ఆర్. టి. సి. బస్ సర్వీసు చాలకాలంనుంచి వున్నవి. ఆ రూట్‌లోని చాల గ్రామాల ప్రజలు గుంటూరు, పంగులూరి, విజయవాడ మొదలైన కేంద్రాలకు ప్రయాణిస్తుంటారు. బస్సు సర్వీసు వల్ల ఎంతో ఆదాయం వస్తుంది.

ఇదివరలోటిరూట్‌లో కొన్నాళ్ళనుంచి రెండు బస్సులలో ఒకదానిని తీసివేస్తూ ప్రజలను దానా ఇక్కట్లపాలు చేస్తున్నారు. గుంటూరునుంచి పెదపాలెం చివరి బస్సుగా రాత్రి 8–30 గంటలకు బస్సు వుండేది. వాకే బస్ సర్వీసులో ఆ ట్రిప్పులన్నింటినీ తీసివేశారు. ప్రయాణీకుల అవస్థలు మరుపలేనివి.

అదే రూటులో పంగులూరినుంచి తుళ్ళూరు-నూతక్కి ప్రయివేటు బస్సులు తిరుగుతున్నాయి. వాటికి కలెక్షన్స్ బాగానే వస్తున్నాయి. ప్రయివేటు బస్సులకు రాని నష్టం ఆర్. టి. సి వారికి ఎలా వస్తున్నది?

ఈ విషయమై ఎన్నిసార్లు వినతిపత్రాలను పంపుకొన్న ప్రజల మొర ఆలకించే అధికారులు లేరు.

ప్రభుత్వంవారు ఈ విషయంలో పూనుకొని ఆర్. టి. సి. కి నష్టం ఎలావస్తుందో ఎంక్వయిరీ చేయించి, బస్సునువేసి, ప్రజలకు తగు ప్రయాణసౌకర్యాలను కలిగించగలరని ఆశిస్తున్నాను.

సోంపల్లి బాపయ్య,
నూతక్కి, గుంటూరు జిల్లా

విజయవాడలో డ్రెయినేజి కనెక్షన్లు

విజయవాడ మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ గృహ యజమానులు ప్లక్‌అవుట్, డ్రెయినేజీ కనెక్షన్లు నోటీసు జారీ చేసిన తేదీనుంచి పది రోజులలోగా తీసుకోవలెనని, లేకుంటే ప్రాసిక్యూషన్ చేయబడతారని నోటీసులు జారీచేసి వున్నారు. పట్టణంలోని ఇళ్ళ యజమానులందరు దనికులేకాదు. కాబట్టి, కనెక్షన్లు తీసుకొనడానికి చాలా వ్యయమవుతుంది. అందువల్ల కట్టించుకోలేనివారికి తగు వ్యవధిని పెంచి కాని, లేక వారు కట్టించేవరకు అగకపోతే మునిసిపాలిటీయే దానికయే ఖర్చు భరించి, దానిని నెలవారీ వడ్డితిపై వసూలుచేసిగాని సాయపడ వలసిందిగా వారిని కోరుతున్నాను.

పి. ఎస్. ఆర్. ఆంజనేయులు,
సూర్యారావుపేట,
విజయవాడ—2.

రాశిఫలం

27–9–1972 బుధవారం

శ్రీ పరీధావి భాద్రపద బహుళ పంచమి బుధవారం. కృత్తిక, రోహిణి నక్షత్రాలు. సాధారణమైన మంచిరోజు. రైతులకు అనుకూల దినం. వ్యవసాయపు సామానులు చేయించడానికి, అమర్చడానికి పనికివచ్చే రోజు. దైవ కార్యాలకు తగిన రోజు.

మేషం: శ్రమ తక్కువ. పనులు నెరవేర్చుకొంటారు. అందరిదగ్గరా మంచిపేరు తెచ్చుకొంటారు. బట్టలు, పరిమళద్రవ్యాలు, తీయని తినుబండారాలు సమకూరుతవి. వృత్తి బాగా సంతృప్తికరంగా వుంటుంది.

వృషభం: మనోధైర్యం ఎక్కువ. అనారోగ్యం కనబడినా, దానిని బహు తేలికగా చూస్తారు. వ్యాపారాలలో స్థిమితం తక్కువ. అయితే, ఆదాయం బాగుంటుంది. కుటుంబంలో సంతోష సంఘటనలు.

మిథునం: జాగ్రత్తగా వుండాలి. తొందర పాటుతో ఇతరులతో పోటీకి పెట్టుకొని, దండగ ఖర్చులకు దిగవద్దు. విద్యా ప్రయత్నాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. వ్యాపారాలలో ఆదాయం ఎక్కువ.

కర్కాటకం: విరోధులవల్ల వృత్తి, ఉద్యోగాలలో ఇబ్బందులు తలయెత్తవి. మీరు అలక్ష్యంగా వుండరాదు. తప్పనిసరిగా దైవకార్యాలలో దిగుతారు. వ్యవహారాలలో విజయవంతంగా వుంటుంది.

సింహం: వంచన మాటలకు చెవి యివ్వవద్దు. ఈ రోజు డబ్బుకు యిబ్బంది వుండదు. బంధుమిత్రుల వద్దనుంచి లాభదాయకమైన కబుర్లు వస్తవి. కుటుంబంలో సుఖం తక్కువ. మితిమించిన ఖర్చులు.

కన్య: ధనాదాయం బాగుంటుంది. మీరు పొందుతూ వున్న ఈ సంతృ

ఆఫ్రికన్‌రాజ్యాల సమైక్యతకు ఇండియా పూర్తి మద్దతు

అడిస్ అబాబా సభలో రాష్ట్రపతి గిరి ఉద్ఘాటన

అడిస్ అబాబా, సెప్టెంబర్ 26—

ఆఫ్రికన్ రాజ్యాల సమైక్యతను ఇండియా కోరుతున్నదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిర్ద్వంద్వంగా చెప్పారు.

ఆఫ్రికన్ రాజ్యాల సమైక్య సాధనా సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రసంగిస్తూ, "మహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూలు ఆఫ్రికన్ రాజ్యాల సమైక్యతకోసం కృషి చేశారు. ఆఫ్రికన్ ప్రజల ఆశలను, ఆశయాలను మేము ఎట్టి మినహాయింపులు లేకుండా బలపరుస్తున్నాము" అని శ్రీ గిరి స్పష్టంచేశారు.

ఆఫ్రికన్ రాజ్యాల సమైక్య సాధనాసంస్థ ప్రధాన కార్యదర్శి ఎంతో ఎత్తుగా స్వాగతోపన్యాసానికి సమాధానమిస్తూ, "మాము పోరాడుతున్నది కేవలం భారత స్వాతంత్ర్యానికి మాత్రమేకాదని, అణగారిన ప్రజలందరి స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్నా"నని మహాత్మాగాంధి చెప్పారని శ్రీ గిరి పేర్కొన్నారు.

"మేము జాతి వివక్షతను, మతతత్వానికి వ్యతిరేకులం. అలాగ వివాసంవల్ల మాకు విశ్వాసం వుంది. ప్రపంచ వ్యాప్తంగా సోషలిజం ఏర్పడాలని గట్టిగా విశ్వసిస్తున్నాము" అని భారత రాష్ట్రపతి చెప్పారు.

ఇండియాకు ఎత్తుగాంగా ప్రశంస

ఆఫ్రికన్ సమైక్య సాధనా సంస్థ ప్రధాన కార్యదర్శి ఎత్తుగాంగా శ్రీ గిరికి స్వాగతం చెబుతూ ఆఫ్రికన్ స్వాతంత్ర్యోద్యమాన్ని ఇండియా ఎంతగానో బలపరచిన దని అన్నారు.

"భారత స్వాతంత్ర్యోద్యమంలో మీరు పెక్కు దశాబ్దాలు నిర్వహించి పాత్రను ఆఫ్రికన్ ప్రజల తరపున ప్రశంసిస్తున్నాను. ఇండియాలోగాని, దక్షిణాఫ్రికాలోనే, ప్రపంచంలో మరెక్కడైనా సరే అన్యాయానికివ్యతిరేకంగా మీరు గట్టిగా నిలబడ్డారని మాకు తెలుసు" అని ఆయన అన్నారు.

ఆఫ్రికాలోని మిగిలా వలసల విమోచనకు, జాతి వివక్ష నిర్మూలనకు ఆఫ్రికన్ రాజ్యాల సమైక్యసాధనా సంస్థ జరుపుతున్న కృషినిగురించి ఆయన ప్రస్తావిస్తూ, ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల సంస్థ సభ్య దేశంగా ఇండియా ఎల్లప్పుడు ఆఫ్రికాను బలపరుస్తున్నదని ఎత్తుగాంగా పేర్కొన్నారు.

శ్రీ గిరి గౌరవార్థం ఏర్పాటుచేసిన విందుకు చైనా రాయబారి హాజరు

ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ నిన్న భారత రాష్ట్రపతి శ్రీ గిరి గౌరవార్థం ఏర్పాటుచేసిన విందుకు చైనా రాయబారి యుపీ హాజరైనారు.

ఆయన ఆ విందుకు హాజరైన పెక్కుమంది దౌత్యోద్యోగులతో కూడా ముచ్చటించారు.



ఒరిస్సా పర్యటన సందర్భంలో గంజాం జిల్లా అస్కాలో ప్రజల అభివాదాలను అందుకుంటున్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి

"కర్నాటక్"గా మైసూర్ పేరు మార్పు

బిల్లు ప్రవేశపెట్టాలని కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26— మైసూర్ పేరును "కర్నాటక్"గా మార్చుతూ వచ్చే పార్లమెంటు సమావేశంలో ఒకబిల్లు ప్రవేశపెట్టాలని నేడు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర శాసనసభ తీర్మానం చేరకు ఈ బిల్లు అవసరమైనది, కేంద్రం మైసూర్ మంత్రి మండలి ప్రతిపాదనను, శాసనసభ తీర్మానాన్ని ఆమోదించింది.

రాజ్యాంగాన్ని సవరించకుండా చట్టం ద్వారా రాష్ట్రం పేరును పార్లమెంటు మార్చగలదు.

దక్షిణ భారత ఫిలిం వాణిజ్య మండలికి చెందిన ఎగ్జిబిటరు మెంబర్ల పట్టణ ఆస్తులపై గిరిష్ట పరిమితి విధించడానికి తలపెట్టిన శాసనం నుంచి సినిమా థియేటర్లను మినహాయించ వద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు మద్రాసు వార్త.

"ఆంధ్రప్రదేశ్‌కు హెచ్చు అధికారాల లోపంలేదు"

మద్రాసులో ముఖ్యమంత్రి శ్రీ పి.వి. సర్వీకరణ

మద్రాసు, సెప్టెంబర్ 25—

హెచ్చు అధికారాల లోపం కలదని భావించే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ లేదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడిక్కడ విలేకరులతో అన్నారు.

"ఆంధ్రప్రదేశ్‌కు ఎంతవరకు హెచ్చు అధికారాలు కావాలో అంతవరకు నున్నాయి" అని ఆయన వివరించారు.

ప్రణాళికా సంఘం జాతీయాభివృద్ధి మండలి స్థాయిలో ఆమోదించిన జాతీయ కనీసావసరాల తీర్మాన పథకాన్ని సక్రమంగా అమలుపర్చినట్టయితే ప్రస్తుతం వెనకబడి వున్న ప్రాంతీయ అసమానతలకు దాదాపు పరిష్కారం లభించగలదని ముఖ్యమంత్రి అన్నారు.

అయితే, విజయం అన్నది ఆకస్మికంగా రాదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. పేర్కొన్నారు.

"ఇప్పుడు అనుసరించే నూతన దృక్పథం సక్రమమైనదని నా గట్టినమ్మకం. దీనిని నిర్దిష్ట కార్యక్రమాలలో చూపించినట్టయితే ప్రజల అవసరాలను ఇతోధికంగా తీర్చగలము."

అయితే ప్రణాళికలోని ఈ మేరకు ప్రయోజనకరమైన ప్రారంభం జరుగగలదన్న ఆశాభావం వ్యక్తంచేశారు.

రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు కావాలంటూ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి చేస్తున్న వాదనపై ఒక విలేకరి ప్రశ్నించగా శ్రీ పి. వి. ఆలా అన్నారు.

ప్రజల అవసరాలను తీర్చడం అన్నది సమస్య అని, అధికారాలు కొరవడిన పక్షంలో తన ప్రభుత్వానికి లోపం వాటిల్లిన దనుకోవడం లేదని వివరించారు.

ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో ఏదైనా వైఫల్యం జరిగితే దానికి అధికారాల లోపమేనని తన గట్టి నమ్మకమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అన్నారు.

జనవరిలో జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు సన్నాహాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25—

జనరల్ ఇన్సూరెన్స్ వ్యాపారం జాతీయకరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించడంతో, 1973 జనవరి ఒకటవ తేదీ నుంచి భారతీయ సాధారణ భీమా సంస్థను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రాథమిక చర్యలు గైకొంటున్నది.

బిల్లు ప్రకారం 1973 జనవరి రెండవ తేదీలోగా మొత్తం దేశంలోగల 106 జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలు, విదేశీ కంపెనీలతో సహా ఆ సంస్థల వాటాలన్నీ కేంద్ర ప్రభుత్వ పరమైపోతాయి.

ఈ కార్పొరేషన్ దేశంలో జనరల్ ఇన్సూరెన్స్ వ్యాపారాన్ని సాగిస్తుంది. మొత్తంమీద 75 కోట్ల రూపాయల అనుమతి పొందిన పెట్టుబడి వుంటుంది. అందుకు అయిదు కోట్లు ప్రారంభిపెట్టుబడి.

పార్లమెంటు ఇదివరకే 32 కోట్ల రూపాయల మేరకు అమోదించింది. అందులో 1972-73 వ సంవత్సరంలో భారతీయ కంపెనీలు, విదేశీ భీమా కంపెనీల వాటాల క్రింద 27 కోట్లు చెల్లించడానికి అయిదు కోట్లు వాటా పెట్టుబడిగాను అమోదించింది.

శ్రీ అమోస్‌ను తిరిగి ఉద్యోగంలో చేర్చుకొనే సమస్య

ప్రత్యక్ష చర్యకు తెలంగాణా ఎన్.జి.ఓ.ల సంఘం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26— తెలంగాణా ఉద్యమం సందర్భంగా ఉద్యోగం నుంచి తొలగించిన శ్రీ కె. ఆర్. అమోస్‌ను తిరిగి ఉద్యోగంలో చేర్చుకొనాలని కోరుతూ ప్రత్యక్ష చర్య ప్రారంభించాలని తెలంగాణా ఎన్. జి. ఓ.ల సంఘం కార్యవర్గం ఇటీవల నిర్ణయించింది.

కార్యవర్గం నిర్ణయాలను పత్రికలకు విడుదలచేస్తూ అధ్యక్షుడు శ్రీ రామకృష్ణరావు, ప్రభుత్వం ఘుర్కీ నిబంధనల అమలు సర్వీసుల ప్రాంతీయకరణలో జాప్యంచేసే విధానాలను అవలంబిస్తున్నదని నేడు విమర్శించారు.

సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ఆగకుండా ముల్కీ నిబంధనల అమలుజరపాలని ఆందోళన చేయడానికి నిర్ణయించారు.

జాక్టాలిక ఉద్యోగులను క్రమబద్ధం చేయాలనికూడా ప్రభుత్వానికి కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

తెలంగాణా ప్రత్యేక వాదులు ప్రభుత్వ పార్టీలో చేరని, తెలంగాణా ఆందోళనకు కారకులైన నాయకులు మంత్రి పదవులను స్వీకరించిన తరువాత కూడా శ్రీ అమోస్ పై చర్యను అమలు జరపడం న్యాయసమ్మతం కాదని కార్యవర్గం అభిప్రాయపడింది.

శ్రీ అమోస్‌ను తిరిగి ఉద్యోగంలో చేర్చుకునేటట్టు చేయడంకోసం సర్వశక్తులా పోరాడాలని కార్యవర్గం తీర్మానించింది.

ఖనిజాల అన్వేషణ

(1 వ పేజీ తరువాయి)

మాల బోర్డు ఏర్పాటై రెండు సంవత్సరాలైనది.

ఈ బోర్డు సభ్యుల సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. బోర్డుతో రాష్ట్రప్రభుత్వ గనులశాఖ భారత భూగర్భ సర్వే విభాగం అధికారులు రాష్ట్రంలోని మూడు యూనివర్సిటీల ప్రతినిధులు సభ్యులుగా వున్నారు.

నిన్నటి బోర్డు సమావేశం చేసిన నిర్ణయాలను మంత్రి శ్రీ మదన్‌మోహన్ నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధులకు వివరిస్తూ ఈ వివరాలను తెలిపారు.

రాష్ట్రంలోని కృష్ణా, గుంటూరు ఒంగోలు, విశాఖపట్నం, శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, అదిలాబాదు జిల్లాలు, నల్లగొండ, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలలో వివిధ ఖనిజాల అన్వేషణకై జరుగుతున్న కృషిని ఆయన వివరించారు.

అనంతపురం జిల్లాలో బంగారంకోసం అన్వేషణ

హైదరాబాద్, సెప్టెంబర్ 26— అనంతపురం జిల్లాలో చక్రాలు, బంగారం నిక్షేపాల గురించి భారత భూగర్భ సర్వే శాఖ అన్వేషణ జరుపుతుంది.

రాష్ట్ర గనులు, ఖనిజాల కార్యక్రమ నిర్వహణ పండితుడు, సర్వేశాఖ ప్రతినిధులు మధ్య ఈ మేరకు నిన్న అంగీకారం కుదిరింది. ఈ విషయాలను నేడు సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ ఎ. మదన్‌మోహన్ చెప్పారు.

అనంతపురం జిల్లాలో సర్వేశాఖ రెండు ప్రదేశాలలో చక్రాలు, బంగారంకోసం ఇప్పటికే అన్వేషణ జరుపుతున్నది. కార్యక్రమం నిర్వహణమందలి 1972-73 సంవత్సరానికి 80, 90 లక్షలు ఇస్తే అయ్యే కార్యక్రమాన్ని రూపొందించింది శ్రీ మదన్ మోహన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలదాగం సర్వేశాఖ నిర్వహించుతుందని ఆయన వెల్లడించారు.

తిప్పపరిలో వక్రత్వపోటీలు

తిప్పపర్తి, సెప్టెంబర్ 26— భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచారక విభాగం నల్గొండ శాఖ తిప్పపర్తిలో ఇటీవల నడుపుతోన్న ఒక వక్రత్వపోటీని నిర్వహించింది.

తిప్పపర్తి, నక్రేకల్, చందుపట్ల, అగిపోతుహుడా, చేమల్‌పల్లి, చిన్నమాదవరం, కట్టన్‌గూడు, మామిడ్యాల్ హైస్కూళ్ళ విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు.

పిల్లలందు తిప్పపర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. సత్యనారాయణ బహుమతులు పంచిపెట్టాడు.

మొదటి బహుమతి: చిరంజీవి జె. దాణ రెడ్డి చిన్నమాదవరం, రెండవ బహుమతి: కుమారి కె. శాంతకుమారి తిప్పపర్తి, మూడవ బహుమతి : చిరంజీవి సి హెచ్. అందిరెడ్డి చందుపట్ల.

బంగాదేశ్‌తో దౌత్య సంబంధాలు

వాటికన్ ప్రకటన

వాటికన్‌సిటీ, సెప్టెంబరు 25— బంగ్లాదేశ్ దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకోడానికి నిశ్చయించినట్టు వాటికన్ నేడు ప్రకటించింది.

హైకోర్టు తీర్పుపై పి.డబ్ల్యు.డి. కాడర్ ఆఫీసర్ల అపీలు

సుప్రీం కోర్టు రాజ్యాంగం బెంచిచే అనుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26— ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పును వ్యతిరేకంగా సమైక్య ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి. కాడర్‌కు చెందిన శ్రీ డి. సత్యనారాయణ, ఇతర అసిస్టంట్ల దాఖలు చేసిన అపీళ్ళను సుప్రీంకోర్టు రాజ్యాంగం బెంచి అనుమతించింది.

కొంతమంది తెలంగాణా ఆపీసర్ల అపీళ్ళపై గత నెల ఇచ్చిన తన తీర్పు ననుసరించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత సమైక్య పి. డబ్ల్యు. డి. ఆఫీసర్లందరి ఉమ్మడి గ్రేడేషన్ జాబితాను కొత్తగా తయారు చేయవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని రాజ్యాంగం బెంచి ఆదేశించింది.

హైకోర్టు తీర్పును త్రోసిపుచ్చి, 1972 ఆగస్టు 23వ తేదీన కోర్టు ఇచ్చిన తీర్పు ననుసరించి సర్వీసుల ఏకీకరణ, ఐదవ్వలను సమాన ప్రాతిపదికన తీసుకోరాదని (ఈక్వేషన్ ఆఫ్ పోస్టు) గురించి కేంద్ర ప్రభుత్వం కొత్తగా పరిశీలించాలని సుప్రీమ్ కోర్టు రూలింగ్ ఇచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌లో ఏకీకరణ అయినప్పటి నుంచి మాజీ హైదరాబాద్ రాష్ట్రంలో డివిజనల్ ఇంజనీర్లు గాను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగాను పనిచేసిన శ్రీ ఎస్. సుబ్బారావు, ఇతరులు దాఖలు చేసుకొన్న అపీళ్ళపై కూడా కేంద్ర ప్రభుత్వానికి పై విధమైన ఆదేశాలనే సుప్రీంకోర్టు ఇచ్చింది.

యూరప్ సమష్టిమార్కెట్‌లో చేరికకు నార్వే ప్రజల వ్యతిరేకత

ఆస్లో, సెప్టెంబర్ 26— ఐరోపా ఉమ్మడి మార్కెట్ సమష్టి మార్కెట్‌లో చేరడానికి నార్వే ప్రజలు వ్యతిరేకించారు. ఈ విషయంపై జరిగిన రెఫరెండంలో మార్కెట్ చేరికకు అనుకూలంగా 40 శాతం, వ్యతిరేకంగా 52 శాతం మంది ఓటు చేశారు.

పెద్దాపురంలో గంజి కేంద్రం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, సెప్టెంబరు 26— తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురంలో నెలకొన్న ఆహార పరిస్థితులలో ఏవి-పాటులేక అలపడుతున్న వ్యవసాయ కూలీలు, నిరుపేదల కోసం స్థానిక శ్రీనివాస ఫెర్టిలైజర్సు కార్పొరేషన్ ఆధ్వర్యాన దాని భాగస్వాములు శ్రీ తాళ్ళూరి శ్రీకృష్ణమూర్తి, శ్రీరామమ్, శ్రీ కామేశ్వరరావు, శ్రీ కొత్త చినరమణారావు 20 వ తేదీనుంచి గంజికేంద్రాన్ని నిర్వహిస్తున్నారు.

ఈ ఫెర్టిలైజర్సు కార్పొరేషన్ వారు తమ పూర్తి విరాళంలో రోజుకు ఆరు వందల మంది పేదార్తుల ఆకలి బాధను తీరుస్తున్నందుకు పలువురు అభినందనీయులు. అనధికార ప్రముఖులు ఆ సంస్థవారిని అభినందిస్తున్నారు.

విరుపేదలను నిత్యా అంబలిపోయడంలో తమను సహకరిస్తున్న శ్రీ కాదుబోయిన వీర్రాజు, శ్రీ కొట్టి వీరలింగస్వామి ప్రభృతులను శ్రీ కొత్త చినరమణారావు అభినందించారు.

ఆళ్ళవరం గ్రామంలో వెటర్నరీ డిస్పెన్సరీ భవనానికి ప్రారంభోత్సవం

కాకినాడ, సెప్టెంబరు 26— అళ్ళవరం గ్రామంలో గ్రామీణ వెటర్నరీ డిస్పెన్సరీ భవనానికి రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ బి. ఎ. పిరాన్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఈ భవన నిర్మాణానికి స్థానిక రైతులు 30 సెంట్ల భూమితోపాటు, 21వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.

అమలాపురం సమితి ప్రెసిడెంటు శ్రీ ఎస్. సుబ్బేశ్వరరావు అధ్యక్షత వహించారు.

రీజనల్ అసిస్టెంటు డైరెక్టర్ డాక్టర్ రామారావు, జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ కె. హనుమంతరావు ప్రసంగించారు.

స్వీపర్ ఉద్యోగానికి ఎస్ ఎస్. ఎల్. సి. అభ్యర్థులు

కోడికోడ్, సెప్టెంబర్ 25— ఎస్. ఎస్. ఎల్. సి., టైపు రైటింగ్ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు, ఇక్కడ వైద్య కళాశాల ఆస్పత్రిలో స్వీపర్‌గా పార్టుటైమ్ ఉద్యోగం చేపడానికి దరఖాస్తులు పెట్టుకొన్న వారిలో ఉన్నారు.

ఈ ఉద్యోగానికి నెలకు 63 రూపాయలు వేతనం ఇస్తారు.

కాకినాడలో సంగీత ఉత్సవాలు

శ్రీరామ సమాజం ఆధ్వర్యాన

కాకినాడ, సెప్టెంబరు 26— 70 సంవత్సరాల చరిత్ర కలిగిన స్థానిక శ్రీరామ సమాజం ఆధ్వర్యాన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జరిగాయి.

ఈ సందర్భంలో నిత్యం ప్రముఖ విద్వాంసుల కర్ణాటక సంగీత కచేరీలు, హరికథా కాలక్షేపాలు కొనసాగాయి. 17వ తేదీన శ్రీమతి మిలన్‌దత్తా సితార్ కచేరి జరిగింది.

ఉత్సవ కార్యక్రమాలకు కాకినాడ ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ఆర్. శర్మ ఈ నెల 11వ తేదీన ఇక్కడి జరిగిన సభలో ప్రారంభోత్సవం చేశారు. సభకు డాక్టర్ ఎస్.ఎస్.ఆర్. శాస్త్రి అధ్యక్షత వహించారు.

సభలో దాసట్లకు చెందిన హరికథకులు శ్రీ కూడిపోట్ల కోటేశ్వరరావుకు శ్రీరామ సమాజం తరపున "కథాగాన కళావిది" బిరుదప్రదానం జరిగింది. ఆయనను శాలువతో సత్కరించారు. పెక్కు సాంస్కృతిక సంస్థలవారు, సదస్యులు ధారవత్రాను పువ్వులతో సన్మానించారు. సభలో శ్రీ దాసరి జని శ్రీరామకృష్ణ భరద్వాజ కూడా మాట్లాడారు.

శ్రీరామ సమాజం చరిత్ర వివరాలు

1894 వ సంవత్సరంలో ఇక్కడ శ్రీరామ సమాజాన్ని స్థాపించారు దీని వ్యవస్థాపకులు స్వర్గీయ మునుగంటి శ్రీరాములు. ఆయన ఈ సమాజానికి ఒక భవనాన్ని విరాళంగా ఇచ్చి, సంస్థ నిర్వహణ వ్యవహారాలు చూడడానికి ఒక ట్రస్టును ఏర్పాటు చేశారు. ఆయన భార్య శ్రీమతి సుభద్రమ్మ ఈ సంస్థకు ఐదెకరాల పల్లపు భూమిని విరాళం ఇచ్చారు. సమాజానికి సంక్రమించిన భవనం, పల్లపు భూమి నేడు సుమారు 75వేల రూపాయలు మేరకు విలువచేస్తాయి.

స్వర్గీయ మునుగంటి శ్రీరాములు మనుమడు పట్టణ మునిసిపల్ కౌన్సిలర్ అయిన శ్రీరామమూర్తి సమాజం కమిటీకి అన్ని విధాల సహాయం చేస్తున్నారు. శ్రీ మునుగంటి శ్రీరామమూర్తి ప్రస్తుత సంగీత విద్వాంసులు.

కొవ్వూరులో టీచరుకు సన్మానం

శ్రీ అనుమోలు వెంకటప్పయ్య విద్యాసేవలకు ప్రశంసలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొవ్వూరు, సెప్టెంబరు 26— పశ్చిమ గోదావరి జిల్లాలో దొమ్మేరు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ అనుమోలు వెంకటప్పయ్యకు డాక్టరేట్ బహుమతి లభించిన సందర్భంగా మొన్న జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ అల్లూరి బాపిరాజు అధ్యక్షతన ఇక్కడి జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎం.వి. తరణీరావు, మునిసిపల్ కౌన్సిల్ వైస్-చైర్మన్ శ్రీ ఎం. వి. రమణ అధ్యక్షతన ప్రాథమిక ఉపాధ్యాయ బృందంవారు శ్రీ వెంకటప్పయ్యను సన్మానించారు.

దాదాపు 21 సంవత్సరాలపాటు కొవ్వూరు హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన శ్రీ వెంకటప్పయ్య నూతన విద్యా పద్ధతులలో పరీక్షా పత్రాలను నిర్వహించడంలో జిల్లాలో ప్రథములు. వరుసగా ఎనిమిదేండ్లపాటు కొవ్వూరు హైస్కూలు ఉత్తీర్ణతలో జిల్లాలో ప్రథమ స్థానం పొందినది.

పరిషత్తు కామన్ ఎగ్జామ్ పత్రాల బోర్డులో 18 సంవత్సరాలు కార్యదర్శిగా, పెక్కండరి బోర్డు సభ్యులుగా శ్రీ వెంకటప్పయ్య వ్యవహరించారు.

ఆయన ఎన్. సి. సి. రాష్ట్ర సలహా సంఘం సభ్యులుకూడా.

1959 లో ఆంధ్ర యూనివర్సిటీ సెనేట్ సభ్యులుగా శ్రీ వెంకటప్పయ్య కృషి చేశారు.

శ్రీ వెంకటప్పయ్య హైస్కూలు విద్యార్థులకు ఉమయుక్తమయిన లెక్కలు, ఇంగ్లీషు గ్రామర్ పుస్తకాలను వ్రాశారు. పాఠ్యపుస్తక కమిటీలో దాదాపు అరేండ్లపాటు సభ్యులుగా వ్యవహరించారు.

శ్రీ వెంకటప్పయ్య ఆదర్శ విద్యావేత్త కాక, సమర్థుడైన ఉపాధ్యాయులుగా గణితశాస్త్రం విద్యార్థులలో క్రమశిక్షణ, చదువుపట్ల శ్రద్ధాసక్తులను కలిగించడంలో పేర్గాంచారు.

మాకి పలస గ్రామంలో ప్రకాశం యువజన సంఘం

నరసన్నపేట, సెప్టెంబరు 26— నరసన్నపేట పంచాయతీ సమితికి చెందిన మాకిపలస గ్రామంలో ప్రకాశం యువజన సంఘాన్ని ప్రారంభించారు.

అధ్యక్షుడు: శ్రీ ఎస్. పాపినాయుడు, ఉపాధ్యక్షుడు: శ్రీ ఎం. నారాయణమూర్తి, కార్యదర్శి: శ్రీ వై. రామినాయుడు, కోశాధికారి: శ్రీ డి. సుందరనారాయణ, సహాయ కార్యదర్శి: శ్రీ ఎం. వి. ఎస్. రామమూర్తి, కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు ఎ. సూర్యనారాయణ, ఎస్. పాపయ్య, ఎం. వైకుంఠరావు, పి. హెచ్. అప్పారావయుడు.

అక్కవరం గ్రామంలో వెటర్నరీ డిస్పెన్సరీ

కాకినాడ, సెప్టెంబర్ 26— అక్కవరం గ్రామంలో శ్రీ బంగన పెంకట సరసింహం స్మారక వెటర్నరీ డిస్పెన్సరీ, పశుసంరక్షణ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి. ఎ. పిరాన్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

కోనసీమ సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు శ్రీ అర్. రామలింగరాజు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

'పంచదార అమ్మకంపై పూర్తి కంట్రోలు విధించే సమస్య లేదు'

—కేంద్ర మంత్రి శ్రీ షేర్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25—

చక్కెర అమ్మకంపై పూర్తి కంట్రోలు విధించడానికి వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ షేర్‌సింగ్ నేడు నిరాకరించారు.

పాడిక కంట్రోలు చెరకు ఉత్పత్తిదారులకు అనుకూలంగా వుందని తాము భావిస్తున్నానని ఆయన చెప్పారు.

ఇక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, చక్కెర అమ్మకంపై పూర్తి కంట్రోల్ విధింపు విషయం గురించి కేంద్ర ప్రభుత్వం వివరంగా పరిశీలించింది. ప్రస్తుత పరిస్థితులలో అపద్ధితి ఏమిచేయదని భావించినట్టు షేర్‌సింగ్ చెప్పాడు. చక్కెర అమ్మకంపై పాడిక కంట్రోలు కొనసాగించినట్టయితే, చెరకుఉత్పత్తిదార్లకు మాత్రమే గిట్టుబాటు ధర లభిస్తుందన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది అయన చెప్పారు.

సెప్టెంబరు 28 వ తేదీన న్యూఢిల్లీలో జరిగే రాష్ట్ర ఆహార శాఖ కార్యదర్శుల సమావేశం అనంతరం, చక్కెర సేకరణ ధరను కేంద్రం ప్రకటిస్తుందని ఆ ధర ప్రస్తుత సంవత్సరం అక్టోబరు 1 వ తేదీ నుంచి అమలులోకి వస్తుందని శ్రీ సింగ్ చెప్పారు.

చక్కెర వంపకాన్ని ఆహార వాణిజ్య సంస్థకు అప్పగించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈలోగా పంచదార యంత్రాలగాన్ని కట్టడిట్టం చేయమని వినియోగదారులు లేవీ చక్కెర కొనుక్కొనేందుకు మరిన్ని చౌకడిపోలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్టు శ్రీ సింగ్ చెప్పారు.

స్వేచ్ఛా మార్కెట్టులో అమ్మే చక్కెర, లేవీ చక్కెర ఒకే దుకాణంలో అమ్మకుండా చూడవలసిందని దుహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్టు ఆయన చెప్పారు. పెద్ద మొత్తాలలో లేవీ చక్కెర మార్కెట్టులోకి పోతున్నట్టు వార్త లందినట్టు ఆయన చెప్పారు.

చక్కెర పరిశ్రమ విచారణ సంఘం

ఈ సంవత్సరం జనవరిలో ఏర్పాటు చేసిన పంచదార పరిశ్రమ విచారణ సంఘం సమర్పించిన శాస్త్రీయ వివేదికపు కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

చక్కెర పరిశ్రమే జాతీయకరణతోసహా చక్కెర పరిశ్రమకు సంబంధించిన వివిధ సమస్యలను ఈ సంఘం పరిశీలిస్తుంది.

శ్రీ షేర్ సింగ్ ఈ విషయాన్ని వెల్లడించారు.

ఆ సంఘం తన తుది నివేదికను 1973 ఫిబ్రవరి 28వ తేదీన ప్రభుత్వానికి సమర్పిస్తుందని ఆయన చెప్పారు.

సికింద్రాబాద్, నిజామాబాద్‌ల మధ్య కొత్తగా మరొక రైలు

గుంటూరు - హుబ్లీ పాసింజర్‌ను ఎక్స్‌ప్రెస్‌గా మార్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26 — వచ్చే నవంబర్ ఒకటవతేదీ నుంచి సికింద్రాబాద్-నిజామాబాద్‌ల మధ్య అనంగా పాసింజర్ రైలును ప్రవేశపెడతారు.

గుంటూరు హుబ్లి పాసింజర్‌ను వచ్చే నవంబర్ ఒకటవ తేదీ నుంచి ఎక్స్‌ప్రెస్‌గా మార్చుతారు.

ఈ వివరాలను దక్షిణమధ్యరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎ. ఎస్. హీర్ దక్షిణ మధ్య రైల్వే వినియోగదారుల 71 వ సమావేశంలో వెల్లడించారు. ఈ సమావేశం నేడు హుబ్లీలో జరిగింది.

సికింద్రాబాద్, బొంబాయి ఎక్స్‌ప్రెస్ వాస్కోడిగామా, బొంబాయిల మధ్య రైళ్ళ ప్రయాణం కాలం తగ్గించడం గురించికూడా చర్చించారు.

బొంబాయిలో ఎనిమిదివేల చేతిగడియారాల జప్తు

బొంబాయి, సెప్టెంబరు 26— నిన్న ఇక్కడ కస్టమ్స్ అధికారులు తొమ్మిదిన్నర లక్షల రూపాయలవిలువగల ఎనిమిదివేలపైగా చేతిగడియారాలను స్వాధీనం చేసికున్నారు. ఇక్కడికి సుమారు 20 కిలోమీటర్లదూరంలో వున్న ఒక ప్రదేశంలో దాదాపు 4,750 చేతిగడియారాలు పారవేసి వుండగా కస్టమ్స్ అధికారులు కనుగొన్నారు. మిగిలిన వాటిని సెంట్రల్ బొంబాయిలోని రెండు భవనాల నుంచి స్వాధీనం చేసికున్నారు.

ఈ గడియారాలు అన్నీ దుబాయినుంచి బొంగతనంగా రవాణా అయినవని విశ్వసిస్తున్నారు.

గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో హౌస్‌సర్జన్ల నిరవధిక సమ్మె

గౌరవ వేతనాలను పెంచాలని కోరుతూ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, సెప్టెంబర్ 26—

రాష్ట్రంలోని వైద్య కళాశాలలకు చెందిన హౌస్‌సర్జన్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ల సంయుక్త కార్యాచరణ సమితి యిచ్చిన పిలుపు అందుకొని గుంటూరు వైద్యకళాశాలలో దాదాపు 400 మంది హౌస్‌సర్జన్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు నిన్న అర్ధరాత్రి నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు

హౌస్ సర్జన్లు ఇచ్చే స్టయిపండ్ పెంచాలని, పోస్టు గ్రాడ్యుయేట్లకు స్టయిపండ్ సౌకర్యాలు కల్పించాలని, వీరు కోరుతున్నారు. చేల్ సర్సింగ్ అర్హతలుగా అర్హత కలిగిన డాక్టర్లను నియమించే ప్రతిపాదనను వీరు వ్యతిరేకిస్తున్నారు.

వీరి సమ్మె

పార్వతీపురం మునిసిపాలిటీ

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ చట్టం 1965 యొక్క 83 సెక్షన్ క్రింద నోటిఫికేషన్

ప్రకటన

ఇందుమూలముగా ప్రజలందరకు తెలియజేయన మేదనగా తే 1-4-71 దీ నుండి. వేల్యూషను ఆఫీసరుగారిచే విధింపబడిన ఆస్తి పన్నులు. అనగా ఇండ్ల పన్నులు. ఖాళీ స్థలము పన్నులు. పార్వతీపురం మునిసిపల్ కౌన్సిలు వారిచే ఆమోదింపబడిన (గేజెటు) విధానము ప్రకారము అద్దె విలువలపైనను. మూలధనపు విలువలపైనను విధింపబడునని శ్రీకాకుళం జిల్లా గెజెటులో తే 15-2-71 దీన ప్రచురింపబడినది. కాని తే 30-4-71 దీ నెం. 290 M.A. లో ప్రభుత్వమువారు సదరు రివిజనును తాత్కాలికముగా నిలుపుదల చేసిరి. మరల తే 18-8-72 దీ నెం. 659 M. A. రు లో ప్రభుత్వమువారు సదరు ఆస్తి పన్నులను 1-10-72వ తేదీ లగాయతు అమలులోకి తీసుకొని రావలసినదిగా ఉత్తరువులు జారీచేసి యున్నందున. కౌన్సిలువారు తే 25-8-72 దీ నెం. 141 రు తీర్మానములో తే 1-10-72 దీ నుండి సదరు ప్రభుత్వమువారి తాఖీదుల మేరకు ఆస్తి పన్నులను పార్వతీపురం మునిసిపల్ ఏరియాలో విధించుటకు ఆమోదించిరి.

కావున పార్వతీపురం మునిసిపల్ ఏరియాలో ఇదివరలో వేల్యూషను ఆఫీసరు గారిచే విధింపబడిన పన్నులు తే 1-10-72 దీ లగాయతు అమలులోకి వచ్చును.

సదరు పన్నుల రేట్ల వివరములు ఈ దిగువ పేర్కొనడమైనది.

యిండ్లపై విధింపబడు ఆస్తి పన్ను
(PROPERTY TAX ON BUILDINGS)

(ఎ) ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 1965 సెక్షను 85 (2)(a) ననుసరించి స్వంతదారుడు తానే స్వయముగా ఆక్రమించుకొనిన కట్టడములు మరియు కట్టడములచే ఆక్రమింపబడు లేదా ఆనుకొనియున్న స్థలములు మూలధనపు విలువలపై (CAPITAL VALUES) ఈ దిగువ తెలిపిన విధముగా అర్థ సంవత్సరపు పద్ధతిపై తేదీ 1—10—72 నుండి విధింపబడును.

[మూలధనపు విలువలు — రూపాయలలో]

పన్ను వివరము	రూ 1 నుండి 5,000/-	రు.5,001 నుండి 10,000	రు.10,001 నుండి 15,000	రు.15001 నుండి 25,000	రు.25001 నుండి 50,000కు Above
1. సాధారణ కార్య ములకొరకుపన్ను	0—10	0—17½	0—22½	0—25	0—30
2. నీటి సరవరా పన్ను	0—05	0—07½	0—10	0—12½	0—15
3. మురుగునీటి పారుదలపన్ను	0—01½	0—02½	0—02½	0—05	0—05
4. పాకీ పన్ను	0—03	0—05	0—05	0—05	0—05
5. లైటింగు పన్ను	0—03	0—05	0—07½	0—10	0—12½
మొత్తం :	0—22½%	0—37½%	0—47½%	0—57½%	0—67%

(బి) ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 1965 సెక్షను 85 (2) (b) ననుసరించి అద్దెకివ్వబడిన కట్టడములు. కట్టడములచే ఆక్రమింపబడిన లేదా ఆనుకొనియున్న స్థలముల సంవత్సరవారీ అద్దెవిలువలపై (ANNUAL RENTAL VALUES) ఈ దిగువ తెలిపిన విధముగా తేదీ 1—10—72 నుండి అర్థ సంవత్సరపు పద్ధతిపై పన్నులు విధింపబడును.

(సంవత్సర వారీ అద్దె విలువలు—రూపాయలలో)

పన్ను వివరము	రు. 1 నుండి 1,000	1,001 నుండి 2,000	2,001 నుండి 3,000	3,001 నుండి 4,000	ABOVE 4,001
1. సాధారణ కార్యముల కొరకు పన్ను	5	5	5	5¼	5½
2. నీటి సరవరా పన్ను	2½	2½	2½	2½	2½
3. మురుగునీటి పారుదలపన్ను	¼	½	½	½	½
4. పాకీ పన్ను	¾	¾	1	1	1
5. లైటింగు పన్ను	1½	1½	1½	1½	1½
మొత్తము:	10%	10¼%	10½%	10¾%	11%

సూచనా:— ఒకే కట్టడములో స్వంతదారుడు వాడుకొను భాగమునకు మూలధనపు విలువ పైనను. అద్దెకిచ్చిన భాగమునకు అద్దె విలువపైనను పన్నులు విధింపబడును.

విద్యాపన్ను :— (Education Tax) మూలధనపు విలువపయినను. సంవత్సరవారీ అద్దె విలువ పయినను విధింపబడు ఆస్తి పన్నుపై నూటికి అర్థ సంవత్సరంనకు రూ. 2/-ల చొప్పున విధింపబడును.

గ్రంథాలయపుపన్ను :— (Library Ces) మూలధనపు విలువపయినను. సంవత్సరవారీ అద్దె విలువ పైనను విధింపబడు ఆస్తిపన్నుపై ప్రతి నిండు రూపాయికి అర్థసంవత్సరమునకు 0-04 పైసలు చొప్పున విధింపబడును.

ఇవేగాక ఆస్తి పన్నుపై 1958వ సంవత్సరపు సర్చార్జి అన్ ప్రాపర్టీ టాక్సు చట్టము (Surcharge on-Property Tax) ననుసరించి సర్చార్జీయున్ను విధింపబడును.

ఖాళీ స్థలములపై విధింపబడు ఆస్తి పన్ను
II (PROPERTY TAX ON VACANT-LANDS)

నివాసభూములు, కట్టడములచే ఆక్రమింపబడిన, లేక చేరియున్న స్థలములు మినహాయించి, ఇతర స్థలములపై ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 1965 సెక్షను 85 (3) (a) ననుసరించి మూలధనపు విలువలపై (Capital values) ఈ దిగువ పేర్కొనిన విధముగా అర్థ సంవత్సరపు పద్ధతిపై తే 1-10-72 దీ నుండి విధింపబడును.

1. సాధారణ కార్యములకొరకు పన్ను: రూ 100కి 0.25 పైసలు చొప్పున ప్రతి అర్థ సంవత్సరం మూలధనపు విలువపై.
2. నీటి సరవరా & మురుగునీటి పారుదల పన్నులు } రూ 100కి 0.12½ పైసలు చొప్పున ప్రతి అర్థ సంవత్సరం మూలధనపు విలువపై.
(నీటి సరవరా పన్ను— 0—10 పైసలు; మురుగు నీటి పారుదల పన్ను 0—02½ పైసలు)
3. పాకీ పన్ను : రూ 100 కి 0-05 పైసలు చొప్పున ప్రతి అర్థ సంవత్సరంనకు మూలధనపు విలువపై.
4. లైటింగ్ పన్ను : రూ 100 కి 0—07½ పైసలు చొప్పున ప్రతి అర్థ సంవత్సరమునకు మూలధనపు విలువపై.

విద్యాపన్ను : మూలధనపు కిమ్మత్తుపై విధింపబడు ఖాళీస్థలములపై నూటికి అర్థసంవత్సరమునకు రూ 0—12½ పైసలు చొప్పున విధింపబడును.

గ్రంథాలయము పన్ను: మూలధనపు కిమ్మత్తుపై విధింపబడు ఖాళీ స్థలములపై ప్రతి నిండు రూపాయికి రూ 0—04 పైసలు చొప్పున విధింపబడును.

మినహాయింపు: ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము, 1965 సెక్షను 88 (5) (EXEMPTION) (iii) లోని నిబంధనలకు లోబడి మూలధనపు కిమ్మత్తు విలువ రూ 400/—లకు మించనటువంటివన్నీ. సంవత్సరవారీ అద్దెవిలువ రూ 36/—లు మించనటువంటివన్నీ ఆస్తులు కలిగిన వ్యక్తులు ఆస్తి పన్నునుండి మినహాయింపబడుదురు.

మరియు ప్రభుత్వమువారి ఆర్డరు నెం. 677 రు తే 13-8-69దీ లో తెలిపిన ప్రకారం ఆస్తి పన్ను విలువ (Depreciation) తగ్గింపబడును.

తే 23-6-70 దీ నెం 65 గల కౌన్సిలు వారి తీర్మానములో ఈ దిగువ తెలిపిన ఫ్లింట్ ఏరియా రేట్లను (భవనములు మూలధనపు విలువలు కట్టే నిమిత్తము) G. O. M. S. No. 677 M A, తే 13-8-69దీ లో అధారము చేసుకొని ఈ దిగువ తెలిపిన విధముగా విధింపబడును. ప్రభుత్వమువారు 618 MA తే 5-8-70 దీ ఉత్తరువులో, సదరు కనిష్ఠ మరియు గరిష్ఠ మధ్యరేట్లను విధించిన మునిసిపాలిటీలలో గరిష్ఠ రేట్లు విధింపవలసినదిగా తెలియజేసినప్పటికీ. కౌన్సిలువారు తే 4-12-70 దీ నెం. 229 రు తీర్మానములో ఇదివరకే విధించిన రేట్లను ఖాయపరిరి. మరియు సరుకొన్నిలువారి తీర్మానమును తే 2-1-70 దీ నెం. 71119/70-K2 రు మిమోలో మున్సిపల్ శాఖ డైరెక్టరువారు ఆయా మున్సిపల్ కౌన్సిళ్ళు ఆమోదించిన రేట్లను పెంపు (ADOPT) చేయవలసినదిగా తెలియపరచియున్నారు.

వరుస నెం.	కట్టడము యొక్క తరగతి	ఫ్లింటుఏరియా యొక్క చ.మీ. రేటు: రూ. పై.
1.	మట్టి గోడలచే కట్టబడి మీదకప్పు ఈ క్రిందివానిచే నిర్మింపబడినప్పుడు	
	(ఎ) గిడ్డి. ఆకులు. రెల్లు మరియు వెదుళ్ళు	28—05
	(బి) పెంకులు, నాడు పలకలు	16—75
	(సి) మెటల్. A. C. షీట్సు	56—10
2.	యిటికలచే కట్టబడిన మట్టిగోడలు మీద కప్పు ఈ క్రిందివానిచే నిర్మింపబడినప్పుడు	
	(ఎ) గిడ్డి. ఆకులు. రెల్లు మరియు వెదుళ్ళు	46—75
	(బి) పెంకులు. నాడు పలకలు	65—45
	(సి) G. I or (మెటల్) or A. C.	74—80
3.	సున్నము పరియు యిటికలతోను పరియు సిమ్మెంటు యిటుకలతోను కట్టబడిన గోడలు మీది కప్పు ఈ క్రిందివానిచే నిర్మింపబడినప్పుడు	
	(ఎ) పెంకులు, నాడు పలకలు, గడ్డి	80—00
	(బి) G. I or (మెటల్) or A. C	100—00
	(సి) సున్నము యిటుకలతో కట్టబడిన గోడలు	136—00
	(డి) సిమ్మెంటు కాంక్రీటు మరియు రాతి పలకలు	136—00
4.	G. I షీటు మరియు యితరమైన రేకులతో A. C షీట్సు కలిగినటువంటి పై కప్పు మట్టితో కట్టబడిన రాతి గోడలు ఈ క్రింది వానిచే నిర్మింపబడిన పైకప్పు	
	(ఎ) మెటల్ A. C షీట్సు	85—00
	(బి) సున్నము మరియు యిటుకలు	119—00
	(సి) సిమ్మెంటు కాంక్రీటు రాతిపలకలు	119—00
5.	సున్నము పరియు సిమ్మెంటులో కట్టబడిన రాతి గోడలు ఈ క్రిందివానిచే నిర్మింపబడినప్పుడు	
	(ఎ) మెటల్ A. C. షీట్సు GI or ఏస్బెస్టాస్	100—00
	(బి) సున్నము మరియు ఇటుకలు	140—00
	(సి) సిమ్మెంటు కాంక్రీటు, రాతి పలకలు	160—00
6.	ఉక్కు చట్రములు ఈ క్రిందివానిచే నిర్మింపబడిన పైకప్పు	
	(ఎ) మెటల్ A. C. షీట్సు	93—50
	(బి) సిమ్మెంటు కాంక్రీటు మరియు రాతి పలకలు	131—05
7.	R. C. C. స్లేబ్సు స్ట్రక్చర్సు	
	(ఎ) క్రింది అంతస్తు	210—00
	(బి) మొదటి అంతస్తు	180—00
	(సి) రెండవ అంతస్తు	180—00
	(డి) మూడవ అంతస్తు	188—00
	(ఇ) నాలుగవ అంతస్తు	190—00
	(ఎఫ్) అయిదవ అంతస్తు	200—00

(సం) ఏ. బి. సత్యనారాయణరావు.
మునిసిపల్ ఆఫీసు. తే 23-9-72 దీ. } కమీషనరు ఇన్‌చార్జీ. పార్వతీపురం మునిసిపాలిటీ.

ఉగాండా ఆసియన్ల సమస్య పరిష్కారంలో తోడ్పాటు

ఇథియోపియా చక్రవర్తితో చర్చలలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సూచన

అడిస్‌అబాబా, సెప్టెంబర్ 25—

ఉగాండాలోని ఆసియన్ల సమస్యను పరిష్కరించడంలో తమ పలుకుబడిని ఉపయోగించవలసిందని ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు కోరారు.

చక్రవర్తి సెలాసీతో జరిపిన చర్చలలో స్వంత పద్ధతులలో విదేశీయులపట్ల వ్యవహరించే హక్కు ప్రతి దేశానికి ఉన్నప్పటికీ. ఉగాండాలోని ఆసియన్ల పట్ల మానవతా దృష్టితో వ్యవహరించాలని. గౌరవప్రదంగా వారు దేశం విడిచి వెళ్ళడానికి అనుమతించాలని రాష్ట్రపతి చెప్పినట్టు తెలుస్తున్నది.

ఇండియా, ఇథియోపియా సంబంధాలను గురించి. అంతర్జాతీయ సమస్యలను గురించి రాష్ట్రపతి శ్రీ గిరి, చక్రవర్తి హెయిలీ సెలాసీ చర్చలు జరిపారు. చర్చలు అర గంటసేపు జరిగాయి.

ఉభయ దేశాల మధ్య. అంతర్జాతీయ సమస్యల విషయంలో సంపూర్ణ ఏకీభావం ఉన్నట్టు అభిజ్ఞవర్గాలు తెలియ జేశాయి.

చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయి. బంగ్లాదేశ్. సిమ్లా ఒప్పందం. ఒప్పందం అమలులో జాప్యంతో సహా భారత ఉపఖండంలో తాజా పరిణామాలను గురించి వారు చర్చించారు.

చర్చలలో ఇథియోపియా తరపున ప్రధాని, విదేశాంగ మంత్రి. వాణిజ్య శాఖ మంత్రి. భారతదేశంలోని ఇథియోపియా రాయబారి పాల్గొన్నారు.

భారతదేశం తరపున శ్రీ గిరి తమూడుడు. ప్లానింగ్ సభ్యుడు శ్రీ శంకర్ గిరి. రాష్ట్రపతి కార్యదర్శి డాక్టర్ నాగేంద్ర సింగ్. విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అవతార్ సింగ్ పాల్గొన్నారు.

ఇథియోపియా త్వరలో. బంగ్లాదేశ్‌ను గుర్తిస్తుందని చక్రవర్తి సన్నిహిత వర్గాలు తెలియజేశాయి.

చక్రవర్తి సెలాసీ పశ్చిమ ఆసియా సమస్యను ప్రస్తావించి, ఇండియా-ఇథియోపియాలు రాజకీయ. ఆర్థిక రంగాలలోనే కాకుండా. అంతర్జాతీయ శాంతి పెంపుదలకు కలసి పనిచేస్తాయని చెప్పారు.

ఇథియోపియాకు ఇండియా మద్దతువల్ల అయిన హర్షం ప్రకటించారు.

తన గౌరవార్థం చక్రవర్తి ఇచ్చిన విందు సందర్భంలో శ్రీ గిరి మాట్లాడుతూ తమ దేశ అభివృద్ధికి ఇథియోపియాకు ఇండియా పూర్తి సహకారం. తోడ్పాటు ఉంటుందని శ్రీ గిరి హామీ ఇచ్చారు. అనేక సంవత్సరాలుగా ఉభయదేశాల ప్రజల మధ్య. ప్రజల మధ్య ప్రయోజనకరమైన సహకారం అనేక విధాల అభివృద్ధి చెందిందని. దీనిని పరిశీలించి ఎక్కువచేయడం మన ఉమ్మడి విధి అని రాష్ట్రపతిచెప్పారు.

ఇథియోపియా సౌభాగ్యవంతం కావాలన్న కోర్కె ప్రాతిపదికపైనే సహాయం చేయడానికి ఇండియా ఇష్టపడుతున్నదని శ్రీ గిరి చెప్పారు.

ఉభయ దేశాల మధ్య దీర్ఘకాలంగా వున్న గాఢస్నేహాన్ని గురించి ప్రస్తావించి. ప్రస్తుత ప్రసంగంలో దానికి చాలా ప్రాధాన్యత ఉన్నదని చెప్పారు.

చక్రవర్తి సెలాసీ సాహసవంతుడని శ్రీ గిరి వర్ణించారు.

ఉగాండా నాయకునికి సమితి కార్యదర్శి సందేశం

నైరోబి, సెప్టెంబర్ 25— ఉగాండా నుంచి బహిష్కరించిన బ్రిటిష్ ఆసియన్ల భవిష్యత్తును గురించి సమితి కార్యదర్శి కర్ట్ వాల్డ్‌హీమ్ ఉగాండా నాయకుడు జనరల్ అమీన్‌కు మరొక సందేశం పంపినట్టు తెలుస్తున్నది.

ఈ సందేశాన్ని సమితి కార్యదర్శి తరపున ప్రత్యేక దూతగా వ్యవహరిస్తున్న రాబర్ట్ గార్నియర్ అందజేశారు.

ధరల పెరుగుదల నిరోధానికి కృషి

హైదరాబాద్, సెప్టెంబర్ 25 — సోషలిస్టు పార్టీ. సి.పి. ఐ., సి. పి. ఎం, మజ్లిస్ తెలంగాణా ప్రజాసమితి ప్రతినిధులు నేడిక్కడ సమావేశమయి ధరల పెరుగుదల నిరోధానికి ఐక్య కార్యాచరణ సంఘం ఏర్పాటుకు నిర్ణయించారు.

నిత్యావసర వస్తువుల వరిశ్రమను. అహేతుదాన్యాల దోకు వాణిజ్యాన్ని ఆంక్షలు చేయాలని ఈ పార్టీల ప్రతినిధులు కోరారు.



రాజస్థాన్‌లో రాణాప్రతాప్ సాగర్‌వద్దగల అణువిద్యుత్కేంద్రంలో ఒకవిభాగం

ఉగాండా నుంచి భారతీయుల తరలింపు

ఏర్పాట్లు పూర్తి అయినవట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25—

ఉగాండానుంచి బహిష్కృతులైన నాలుగు వేల మందికి పైగా భారతీయులను నిర్ణయించినగడువు నవంబరు 8వ తేదీ లోపల తిరిగి స్వదేశం తీసుకురావడానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.

93 మంది భారతీయులను తీసుకువస్తున్న మొదటి నౌక ఇంతకుముందే మొంబాసా నుంచి బయలుదేరింది. అక్టోబరు రెండున గాని, మూడవ తేదీనగాని ఆ నౌక బొంబాయి చేరుకొంటుందని భావిస్తున్నారు.

సుమారు 700 మంది భారతీయులతో రెండవ నౌక సెప్టెంబరు 29 వ తేదీన మొంబాసా నుంచి బయలుదేరవలసి ఉంది.

భారతీయులను ఉగాండా నుంచి నైరోబీ ద్వారా మొంబాసాకు తీసుకు రావడానికి ప్రత్యేక రైళ్ళను నడపడానికి ఏర్పాట్లుచేశారు. రెండు రైళ్ళు సెప్టెంబరు 27, 28 తేదీలలో వరుసగా ఉగాండాలోని పట్టణాల నుంచి బయలుదేరతాయి.

స్వదేశం తీసుకు రావడానికి ఎయిర్ ఇండియా విమానాలను సిద్ధంగా వుంచారు.

భారతీయులు తమ ఆస్తులలో ఎక్కువ భాగాన్ని అక్కడే విడిచిపెట్టి రావలసి వస్తుంది. ఉగాండా అధికారులు స్వదేశం వెళ్తున్న వారి ఆస్తుల విషయంపై తమ విధానాన్ని ఇంతవరకు ప్రకటించలేదు తమ ఆస్తులు దాదాపు 5.5 కోట్ల రూపాయలవరకు వుంటాయని భారతీయులు చెబుతున్నారు.

భారతీయులు తమ ఆస్తులను అమ్ముకొని ఆ ధనాన్ని ఉగాండా బ్యాంకులలో డిపాజిట్టు చేసుకోవచ్చునని. సంబంధిత అధికారులు తెలియజేశారు. అయితే ఈ విషయం అధికార రీత్యా ప్రకటించలేదని ఆ వర్గాలు తెలియజేశాయి.

అంతర్జాతీయ దౌర్జన్య చర్యలు

అమెరికా విదేశాంగ మంత్రి సూచన

న్యూయార్క్, సెప్టెంబర్ 25— అంతర్జాతీయ దౌర్జన్య చర్యల నివారణకు అమెరికా నేడు ఐక్యరాజ్యసమితికి 16 అంశాలగల ముసాయిదా పత్రాన్ని సమర్పించింది.

సమితి జనరల్ అసెంబ్లీలో అమెరికా విదేశాంగ మంత్రి విలియం రోజర్స్ ప్రసంగిస్తూ రాజకీయంగా ఎంతో ఉద్రేకంగా ఉన్నప్పటికి అమాయకులపై హింసాయుత చర్యలు జరపడం అనుచితమని అన్నారు.

విమానాల దారిమళ్ళింపు. లీగ్గా విమానాశ్రయంలో హత్యాకాండ, ఇజ్రాయిల్ ఒలింపిక్ క్రీడాకారుల హత్య మున్నగు అంశాలను ఆయన పేర్కొన్నారు.

ఇట్టి చర్యల నిరోధానికి వచ్చే సంవత్సరంలో అంతర్జాతీయ మహాసభను జరపాలని ఆయన సూచించారు.

విజయవాడలో 80 బస్తాల యూరియా పట్టివేత

దొంగరవాణా చేస్తున్నారన్న ఆరోపణపై

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 25— పశ్చిమ ప్రదేశ్‌నుండి లైసెన్సులేకుండా ఆంధ్రప్రదేశ్‌కు ఎరువులు రవాణా చేస్తున్నట్టు కనుగొని 80 బస్తాల యూరియాను విజయవాడ గూడ్స్‌షెడ్‌వద్ద వ్యవసాయ శాఖాధికారులు పట్టుకొని సరకును స్వాధీనం చేసుకొని ప్రభుత్వ గిడ్డంగికి తరలించారని వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ. పూర్ణచంద్రరావు ఇక్కడ చెప్పారు.

'ప్రపంచ ద్రవ్య వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలి'

—ప్రెసిడెంట్ నిక్సన్ సూచన

వాషింగ్టన్, సెప్టెంబర్ 25—

భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన పోటీకి మార్గం సుగమంగా వుండడానికి ప్రపంచ ద్రవ్య వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలని అమెరికా ప్రెసిడెంట్ రిచర్డు నిక్సన్ నేడు చెప్పారు.

ప్రపంచం బ్యాంకి అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ వార్షిక సమావేశానికి నిక్సన్ హాజరై పై విషయం చెప్పారు.

అమెరికా స్వదేశం విషయం వరకు మాత్రమే పరిమితమై ఏకాకిగా వ్యవహరించబోదని ఆయన చెప్పారు.

మిగిలిన దేశాలుకూడా అదేవిధంగా వాణిజ్యం చేయాలని ఆయన కోరారు.

అగ్రరాజ్యాలమధ్య సాయుధ సంఘర్షణ ప్రమాదం తగ్గిందని. అయితే. ఆర్థిక వివాదాలు పెరిగాయని శ్రీ నిక్సన్ అన్నారు.

అంతర్జాతీయ ద్రవ్య సమస్యలపై సంప్రతింపులలో భిన్నాభిప్రాయాలు వుంటాయని. అనుసరించే విధానాలలో లేదాలు వుంటాయని చెప్పి. ఉమ్మడి అవసరాలకోసం ఈ రంగంలో విజయం సాధించవచ్చునని చెప్పి. ఆయుధాల పరిమితిపై సోవియెట్ యూనియన్‌తో జరిపిన సంప్రతింపులు జయప్రదం కావడానికి దీర్ఘకాలం చేసిన కృషిని అయన గుర్తు చేశాడు.

విజయవాడలో లాఠీఛార్జి సంఘటన

కమ్యూనిస్టు నాయకుని ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 25— విజయవాడ సబ్-కలెక్టరు ఎరిస్థితిని గమనించి సమయానుకూలంగా వ్యవహరించకపోవడం వల్లనే ఈ నెల 20 వ తేదీన కమ్యూనిస్టు ప్రదర్శకులపై పోలీసులు బాష్పవాయువు ప్రయోగం. లాఠీఛార్జి చేయడం జరిగిందని ఆరోపిస్తూ శాసన మండలి సభ్యుడు శ్రీ వై. వి. కృష్ణారావు నేడు పార్టీకి అందజేసిన వివేదికలో తెలియజేశారు.

పెరుగుతున్న ధరలను అదుపులోకి తేవాలని సబ్-కలెక్టర్ కార్యాలయం ముందు కమ్యూనిస్టు కార్యకర్తలు ఈ నెల 20 వ తేదీన పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిపారు.

ప్రదర్శకులవల్ల పోలీసుల వైపరి రెచ్చగొట్టే విధంగా వుండని. లాఠీఛార్జి అనవసరంగా చేశారని. బందరు రోడ్డునుంచి ఏలూరురోడ్డువరకు వీధులలో ప్రజలను వెంబడించి లాఠీలతో కొట్టిన పోలీసుల ప్రవర్తన అమానుషంగా వుందని శ్రీ కృష్ణారావు తమ నివేదికలో ఆరోపించారు.

ఈ మొత్తం సంఘటనలపై జిల్లా కలెక్టర్ ఆదేశించినట్టు మేజిస్ట్రేటు విచారణ కాకుండా న్యాయ విచారణ జరిపించాలని. ప్రదర్శకులపై మోపిన క్రిమినల్ కేసులను ఉపసంహరించుకోవాలని. అరెస్టు అయిన వారినందరిని చరతులు లేకుండా విడుదల చేయాలని సూచించారు.

విజయవాడలో బస్ ప్రమాదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 25— నేటి మధ్యాహ్నం 4.30 గంటలకు ఇక్కడి సత్యనారాయణపురంలో 3 వ నెంబరు బస్సు పిపరీస్ కాలకు చెందిన జీపును ఢీకొన్నది. బస్సు జీపును కొంతదూరం లాక్కుపోయింది. ఇంజన్ దెబ్బతిన్నది. ఈ ప్రమాదంలో పిపరీస్ శాఖ అసిస్టెంట్ డైరెక్టరు గాయపడ్డారు. ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చారు.

విద్యాధరపురం వద్ద గడ్డి లారీ దగ్గం

నేటి మధ్యాహ్నం రెండు గంటలకు ఇక్కడికి సమీపాన వున్న విద్యాధరపురం వద్ద గడ్డి నిల్వలను తీసుకొని వెడుతున్న లారీ విద్యుద్ఘాతం ఫలితంగా లారీ బాడీ పూర్తిగా దగ్ధమైనది. ఈ ప్రమాదం వల్ల ఎవరూ గాయపడలేదని తెలుస్తున్నది. లారీలోని గడ్డి నిల్వలు రోడ్డు మార్గాన వున్న ఎలక్ట్రికల్ తీగెలను తాకగా ఈ ప్రమాదం సంభవించినట్టు తెలుస్తున్నది.

స్థానిక అగ్నిమాపకదళం అధికారులు శ్రీయుతులు కె. వి. శాస్త్రి. డి. లూర్దు సిబ్బందితో వహా ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్ళి మంటలను చల్లార్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

గౌహతికి అస్సామ్ రాజధాని మార్పు

వచ్చే ఫిబ్రవరి నాటికి జరుగుతుందని ముఖ్యమంత్రి వెల్లడి

షిల్లాంగ్, సెప్టెంబరు 25— అస్సామ్ రాజధానిని తాత్కాలికంగా గౌహతికి వచ్చే ఫిబ్రవరినాటికి మార్చడానికి ఏర్పాట్లుచేసినట్టు ముఖ్యమంత్రి శ్రీ శరత్‌చంద్రసిన్హా నేడు చెప్పారు.

అసెంబ్లీలో స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానం చెబుతూ. రాజధాని నిర్మాణం పథకం ఇంతకుముందే గౌహతి దిస్పూర్ ప్రాంతంవద్ద చేపట్టడం జరిగిందని. అక్టోబరు మొదటివారంలో భవనాల నిర్మాణం ఎరి ప్రారంభమౌతుందని శ్రీ సిన్హా చెప్పారు.

రాజధాని నిర్మాణంలో నిరుద్యోగులైన యువకులచే పని చేయించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

విద్యార్థులపై బాష్పవాయుప్రయోగం

కోట ఫ్యాక్టరీవద్ద

జైపూర్, సెప్టెంబర్ 25— నేడు కోటలోని ఒక ఫ్యాక్టరీలోకి దౌర్జన్యంగా ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్న విద్యార్థి సమూహాలను చెదరగొట్టడానికి స్థానిక పోలీసులు వారిపై బాష్పవాయువును ప్రయోగించారు.

సమూహాలు చెల్లాచెదురయినప్పటికి పోలీసులు వారిని చెదరకొట్టడానికి గాలిలోకి కాల్పులు జరిపారని దీనివల్ల ఎవరు గాయపడలేదని ఒక అధికార ప్రతినిధి చెప్పాడు.

విద్యార్థులు రాళ్ళు రువ్విన వలితంగా 12 మంది గాయపడ్డారని ఆయన తెలిపాడు.

విద్యార్థులు ఫ్యాక్టరీకి చెందిన ఒక చిన్న బస్సుకు నిప్పు పెట్టారన్నాడు. పోలీసులు 9 మంది విద్యార్థులను నిర్బంధంలోకి తీసుకున్నట్టు అధికార ప్రతినిధి పేర్కొన్నాడు.

విద్యార్థి ప్రతినిధులు నేటి ఉదయం కలెక్టరుకు ఒక మెమొరాండం సమర్పించారు. కోట. బుండి. యువార్ ప్రాంతాలలోని ఫ్యాక్టరీలకు చెందిన ఉద్యోగులలో 80శాతం మేరకు అభ్యర్థులను నియమించేట్టు చూడాలని వారు మెమొరాండంలో కలెక్టర్‌ను కోరినట్టు తెలుస్తున్నది.

ఎ. పి. సి. సి. అడ్‌హాక్ కమిటి కార్యవర్గం సమావేశం

అక్టోబరు ఒకటవ తేదీన

హైదరాబాద్, సెప్టెంబరు 25— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటి కార్యవర్గ సమావేశం వచ్చేనెల ఒకటవ తేదీ సాయంత్రం 6 గంటలకు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన జరుగుతుంది.

సమావేశం ఎ. ఐ. సి. సి. ఏరికీలకు నికి ఎ.పి.సి.సి. ప్రొక్యూటివ్ కమిటీకి సభ్యుల పేర్లను సిఫారసు చేస్తుంది. జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలవల్ల ఏర్పడిన పరిస్థితి. రాష్ట్రంలోని దుర్భిక్షం గురించి ఎ. ఐ. సి. సి. ప్రతినిధులు సమర్పించిన వివేదిక మొదలైన అంశాలపై చర్చలు జరుపుతుంది.

తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ కమిటి కార్యవర్గ సమావేశం అదేరోజున శ్రీ టి. అంజయ్య అధ్యక్షతన జరుగుతుంది.

మునిసిపాలిటీలకు విద్య గ్రాంట్ల బకాయిలు

వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి మునిసిపల్ అధ్యక్షుల మండలి విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 25—

రాష్ట్రంలోని వివిధ మునిసిపాలిటీలకు బకాయి పడివున్న విద్యా విషయకమైన గ్రాంట్లు వెంటనే మంజూరుచేయాలని. లేనిచో మునిసిపాలిటీలు అగౌరవం పొందే ప్రమాదం ఏర్పడిందని నిన్న ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ అధ్యక్షుల మండలి కార్యవర్గ సమావేశం ఒక తీర్మానం ఆమోదించింది.

మండలి ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఉమారెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సభ్యులు ఇక్కడ సమావేశమై మునిసిపాలిటీలకు సంబంధించిన అనేక సమస్యలపై చర్చలు జరిపారు.

మునిసిపాలిటీలలో ధనాభావం వల్ల వాటి పరిపాలనా నిర్వహణలో స్తంభన ఏర్పడిందని. ప్రభుత్వం ఇప్పటికైనా పరిస్థితి గమనించి గ్రాంట్లు విడుదల చేయాలని ఆ తీర్మానంలో పేర్కొనబడింది.

సెకండరీ పాఠశాలలను ప్రభుత్వం తీసుకొంటే మునిసిపాలిటీలకు అత్యంతరం ఏమీ వుండదని కాని. పాఠశాలల భవనాలను. ప్రయోగశాలలను. తదితర ఫర్నిచరు గ్రంథాలను మునిసిపాలిటీలకు ఇవ్వవలసి వుంటుందని. లేనిచో జిల్లా పరిషత్తులకు ఇచ్చినట్టుగా పాఠశాలల నిర్వహణకు నూటికి నూరుపాళ్ళు గ్రాంట్లు యివ్వాలని కూడా మరొక తీర్మానం ఆమోదించాడు.

ప్రభుత్వంవద్ద చిరకాలంగా ప్రతిపాదనలో వున్న మునిసిపాలిటీల పరిహద్దులను విస్తృత పరచాలని కోరుతూ సమావేశం సభ్యులు తీర్మానం చేశారు.

మునిసిపాలిటీలకు అదనపు ఆదాయాలు వచ్చే విధంగా వినోదపు పన్నులు. ఆస్తుల బదిలాయింపు పన్నులు. అమ్మకపు పన్నులపై సర్‌చార్జీ మొదలైన పన్నులు వసూలు చేసే అవకాశం కల్పించాలని

నిజాంసాగర్ ప్రాజెక్టు మరమ్మత్తుకు నిధులు

ప్రభుత్వానికి శాసన సభ్యుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) నిజామాబాద్, సెప్టెంబరు 26—

నిజాం సాగర్ ప్రాజెక్టు మరమ్మత్తు పనులకు వెంటనే 50 లక్షలు మంజూరు చేయాలని శాసనసభ్యుడు శ్రీ ఎం. నారాయణ రెడ్డి విజ్ఞప్తిచేశారు.

ప్రపంచం బ్యాంకి బృందాన్ని నిజాం సాగర్ సందర్శించినప్పుడు, అర్థికావసరాలను గురించి వివరించిన తరువాత ఒక పథకం రూపొందించాలని ఆయన మొన్న సూచించారు.

కేంద్ర ప్రభుత్వంనుంచి అందిన దుర్భిక్ష నివారణ నిధినుంచి నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టులకు డై 9నేజి, పథకాలకు నిధులు మంజూరు చేశారు. కాని నిజాం సాగర్‌కు ఎట్టనిధులు కేటాయించలేదని ఆయన అన్నారు.

ఈ విషయంలో పెక్కు విజ్ఞప్తులు చేశామని, ఫలితం లేకపోయిందని ఆయన వివరించారు.

నిజాంసాగర్ నిర్మించిన తరువాత 37 సంవత్సరాల కాలంలో సెప్టెంబర్ నెలలో రిజర్వాయర్‌లో నీరు లేకపోవడం ఇదే మొదలని ఆయన అన్నారు. గత సంవత్సరం కూడా నీరు సరిగా లేదని. ఈ సంవత్సరం ఇనుక మేట వేయడం వల్ల నీరు సరిగా ప్రవహించడం లేదని, చిన్నచిన్న సరస్సులుగా వున్నవని ఆయన చెప్పారు.

ఇసుక మేటను తొలగించాలని, నీరు సరిగా ప్రవహించేటట్టు చూడాలని ఆయన కోరారు.

26.6 టి. ఎం. సి. నీటిని నిల్వచేయగల రిజర్వాయర్ ఇప్పుడు 9.5 టి. ఎం. సి. నీటిని మాత్రం నిల్వచేయగలుగుతున్నదని ఆయన చెప్పారు.

చౌకదుకాణాల్ద్వారా ఆహార ధాన్యాల పంపిణీ సక్రమంగా లేదని ఆయన విమర్శించారు.

మొక్కజొన్నలు, మొక్కజొన్న ఎక్కువగా పండేటట్లు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గ్రామాలలో చౌకదుకాణాలను ఎక్కువగా తెరవాలని ఆయన కోరారు.

11 మంది చక్కెర డీలర్ల తొలగింపు

నరసరావుపేట తాలూకాలో చర్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, సెప్టెంబరు 26—

గుంటూరు జిల్లా నరసరావుపేట తాలూకాలో ఎండదార పంపకంలో అక్రమాలకు పాల్పడినారని, గ్రామాలకు కేటాయించిన ఎండదారను బ్లాక్ మార్కెట్టులో విక్రయించారనే కారణంతో నంతగుడిపాడు, ముత్తినపల్లి, తిమ్మాపురం, మానుకొండవారి పాలెం, ఇసప్పాలెం గ్రామాలలోను, నరసరావుపేటలో ఒకటి, పదిహేను వార్డుల డీలర్లపై తహశీల్దారువిచారణ జరిపి డిపోలను రద్దు చేశారు.

తాలూకాలో చక్కెర డీలర్లు మొత్తం 155 మంది వున్నారు.

చౌకబియ్యం డిపోలు

నరసరావుపేట తాలూకాలో ప్రస్తుతం మొత్తం 78చౌక బియ్యం డిపోలను ఏర్పాటుచేశామని, త్వరలోనే మరి 43 డిపోలు ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతిని కోరామని, అవసరమైన అన్ని గ్రామాలలోను డిపోలను ఏర్పాటు చేసామని తహశీల్దారు శ్రీ జి. వీరన్న తెలియజేశారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో చక్కెర ఫ్యాక్టరీకి స్థలం

ఎన్నిక చేయడానికి శ్రీ వెంగళరావు పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కర్నూలు, సెప్టెంబర్ 26—

పంచదార ఫ్యాక్టరీ నెలకొల్పడానికి స్థలం ఎన్నిక చేసే నిమిత్తం రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు మహబూబ్‌నగర్ జిల్లాలోని అలంపూర్ తాలూకాలో పర్యటించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ అవదుల్లా సయీద్, నిజాం షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జయసింహ, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి, సమితి అధ్యక్షులు శ్రీ సత్యారెడ్డి, శ్రీ ఎస్. రామిరెడ్డి, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. మహానందిరెడ్డి, గద్వాల్ సబ్ కలెక్టర్ ప్రభృతులు మంత్రి వెంట వున్నారు.

మోనోపాడ్ రైల్వేస్టేషన్, అలంపూర్ క్రాస్‌రోడ్డు, పుళ్ళూరు డైవర్షన్‌ల మధ్య మంత్రి మొన్న మూడు స్థలాలను పరిశీలించారు.

ఈ ఫ్యాక్టరీకి రోజూ పదింకల గ్యాలన్ల నీరు అవసరమవుతుంది. మోనోపాడ్‌కు 15 మైళ్ళ దూరంలో తుంగభద్రానది వుంది.

మూడుకోట్ల రూపాయల అందనాతో నిర్మించే ఈ పంచదార ఫ్యాక్టరీ రోజుకు 1200 టన్నుల చెరకు పిండే కెపాసిటీ కలిగి వుంటుంది.

అలంపూర్ క్రాస్‌రోడ్ స్థలాన్ని ఎన్నిక చేసే తుంగభద్ర అక్కడికి నాలుగుమైళ్ళ దూరంలోనే వుంది. కావలసిన చెరకు రాజోలిబండ, డైవర్షన్ పథకంకింద ఆరువేల ఎకరాలలో పండిస్తారు. కర్నూలుజిల్లా కె. సి. కెనాల్ కింద మూడువేల ఎకరాలలో మిగిలినది వంతుతుంది.

పుళ్ళూరు స్థలాన్ని ఎన్నికచేస్తే బాలవరకు నీటి సమస్య తీరుతుంది. అలంపూర్ క్రాస్‌రోడ్ స్థలాన్ని కాని, పుళ్ళూరు స్థలాన్ని కాని ఎన్నికచేస్తే, గద్వాల్, అలంపూర్ తాలూకా ప్రజలకు ప్రయోజనం వుండదని గద్వాల్ సమితి అధ్యక్షుడు శ్రీ సత్యారెడ్డి పేర్కొన్నారు. స్థలం ఎన్నిక సాంకేతిక ప్రాతిపదికపై జరుగుతుందని మంత్రి చెప్పారు. ఈ మూడు స్థలాలను పరిశీలించిన పిదప శ్రీ వెంగళరావు గద్వాల్ వెళ్ళారు.

36 దుకాణాలతో నిర్మించిన మునిసిపల్ షాపింగ్ సెంటర్‌కు మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

తరువాత ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ వెంగళరావు పంచదార ఫ్యాక్టరీ నెలకొల్పడానికి స్థలాన్ని ఎన్నిక చేసేందుకు మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చానని చెప్పారు.

ఈ ఫ్యాక్టరీ రెండు పంచత్సరాలలో పూర్తి అవుతుందని, వెనుకబడిన గద్వాల్, అలంపూర్ తాలూకాలలో దాదాపు వెయ్యి మందికి ఈ ఫ్యాక్టరీలో ఉద్యోగాలు లభిస్తాయని శ్రీ వెంగళరావు చెప్పారు.

ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న గద్వాల్ మునిసిపల్ చైర్మన్ శ్రీ పి. పుల్లారెడ్డిని మంత్రి అభినందించారు.

అనంతరం శ్రీ నేరెళ్ళ వేణుమాధవ్ దృశ్యానుకరణ చేశారు.

తూర్పు బాణి భాగవత కళ

ప్రోత్సహించవలసిన ఆవశ్యకత కలదని ప్రముఖుల ఉద్ఘాటన

విజయనగరం, సెప్టెంబరు 26—ఆంధ్రప్రదేశ్ దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి శ్రీ నిహెచ్. ఎస్. ఆర్. వి. పి. మూర్తిరాజు ఆధ్వర్యాన భాగవత పద్యపు ఇక్కడి రెండు రోజులపాటు జరిగినది.

ప్రతి దేవాలయంలో ఆస్థాన పండితులను నియమించి వారిచేత కళాకారులను తయారు చేయించవలెనని, కళాకారులకు సరయిన ఆదరణ కలిగించి వారిని ప్రోత్సహించవలెనని, ప్రతి జిల్లాలోను 25 లక్షల రూపాయలతో "కళాభవనం" కట్టించవలెనని, ఆ కళాభవనాలలోనే పేద భాగవతాలను కూడా పెట్టించి వాటికి గౌరవం కలిగించవలెనని శ్రీ మూర్తిరాజు సూచించారు.

రాష్ట్ర ఆటవీ శాఖ మంత్రి శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజు పద్యపుకు ప్రారంభోత్సవం చేస్తు రాజులు, మహారాజులుపోయిన తరువాత ప్రజలు, ప్రజాప్రభుత్వం కళలను పోషించవలెనన్నారు.

రాష్ట్ర సంగీత, నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ వనల సూర్యచంద్రరావు స్వాగతం పలుకుతూ పంచప్రదాయ పిద్ధం గా వస్తున్న భామాకలాపాలలో విశాఖ, శ్రీకాకుళంజిల్లాల "తూర్పు బాణీ"కి ప్రత్యేకత కలదని, దానిని తగు మార్పులతో ప్రచారంలోకి తీసుకురావలెనని అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ భాగవత ప్రదర్శనలు గ్రామాలు, కార్మిక, కర్షక సమావేశ స్థలాలలో మాత్రమే జరుగుతున్నాయని, ఈ ప్రాచీన కళను పరిరక్షించి, ఉద్ధరించి దేశమంతటా విస్తరింప చేయవలెనని తెలిపారు.

కూచిపూడి బాణీలో విద్యార్థులకు నేర్పే విధానాన్ని ప్రముఖ నాట్యకారుడు శ్రీ కోరాడ నరసింహారావు వివరించి తాండవం, పద రసాల ప్రదర్శన చేశారు.

లాస్యబాణి పద్ధతిలో శ్రీ నటరాజ రామకృష్ణ, శ్రీమతి అన్నాబత్తుల బుబి వెంకట రత్నం ప్రదర్శనలిచ్చారు.

తూర్పుబాణి పద్ధతిలో శ్రీ దూడల శంకరయ్య, శ్రీ బొంతలకోటి జగన్నాథం మొదలయినవారు భామాకలాప ప్రదర్శనలిచ్చారు.

విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో ప్రసిద్ధి చెందిన ఆయిదుగురు మార్దంగికులు ఒకే వేదికపై తమ నైపుణ్యతను ప్రదర్శించారు.

సంగీత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ద్వారం భావనారాయణరావు వందన సమర్పణ చేశారు.

రెండవ రోజు పద్యపుకు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు.

విశాఖ, శ్రీకాకుళం జిల్లాల ప్రముఖ భాగవత కళాకారులు భామాకలాపాల ప్రదర్శనలిచ్చారు.

రాష్ట్ర విద్యా, సాంస్కృతికశాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి కళాకారులకు సన్మానం చేస్తూ కళలు జాతీయ వికాసానికి, సమగ్రతకు తోడ్పడవలెనని, కళలకు జాతి, మత, ప్రాంతీయ భేదాలులేవని అన్నారు.

శ్రీ డి. ఎ. నారాయణ వందనసమర్పణ చేశారు.

ఏలూరు, సెప్టెంబరు 26—భీమడోలులో ఇటీవల ఒక వేసక్టమీ శిబిరాన్ని ప్రారంభించారు. చేయి ఆపరేషన్లు లక్ష్యంగాగల ఈ శిబిరంలో మొదటి రోజున అయిదుగురు డాక్టర్లు 50 ఆపరేషన్లు నిర్వహించారు. బి. డి. ఓ. శ్రీ వి. కామరాజు, డాక్టర్ పి. రామసుబ్బారావు, డాక్టర్ కె. వి. చలపతిరావు, డాక్టర్ వై. రాఘవరావులు నిర్వహిస్తున్న ఈ శిబిరం రెండు నెలలు కొనసాగుతుంది. ఈ శిబిరంలో అపరేషను చేయించుకున్నవారికి 50రూపాయలు ఇస్తారు.

ఆయకట్టుప్రాంతాలలో రోడ్ల నిర్మాణం: నల్గొండ కలెక్టర్ వివరణ

నల్గొండ, సెప్టెంబర్ 26—

ఆయకట్టు రోడ్ల నిర్మాణానికి కావలసిన భూమిని ఉచితంగా ఇవ్వడానికి సిద్ధపడిన ప్రాంతాలలో రోడ్లు చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. సుబ్బయ్య తెలియజేశారు.

ఇటీవల మిర్యాలగూడెంలో జరిగిన నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు సంబంధించిన జిల్లా పీటి పాడుదల అభివృద్ధి సంఘం సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ సుబ్బయ్య ఆయకట్టు ప్రాంతంలో రోడ్ల నిర్మాణానికి కావలసిన ప్రభుత్వ భూములను ప్రాజెక్టు అధికారులు గుర్తిస్తే, మిగిలిన భూములను హరిజనులకు, పేద రైతులకు కేటాయించవచ్చునని చెప్పారు.

వివిధరకాల సర్వే పద్ధతులను అనుసరించడంవల్ల, అభివృద్ధిపరచిన భూముల విస్తీర్ణం విషయంలో రెవిన్యూ అధికారుల అంతరాలకు, ప్రజాపనుల శాఖవారి అంతరాలకు పెద్ద తేడా వుంటున్నదని ఆయన అన్నారు.

72 మైళ్ళవరకు మాత్రమే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను ప్రభుత్వం అనుమతించిందని, ఇంతవరకు 21 పథకాల విషయంలో దర్యాప్తు పూర్తి అయిందని సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ వి. శ్రీహరి చెప్పడం దాడు.

ఫీల్డ్ ఛానల్సును పూర్తిచేయవలసిన అవసరాన్ని గురించి శాసన సభ్యుడు శ్రీ జితేంద్రరెడ్డి నొక్కిచెప్పారు.

నాగార్జునసాగర్ కాలువల సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ మహమూద్ హుస్సేన్, శ్రీ డి. జె. శామ్యూల్, మిర్యాలగూడెం సమితి అధ్యక్షుడు శ్రీ సీతారామరెడ్డి, హుజూర్‌నగర్ సమితి అధ్యక్షుడు శ్రీ ఓంకారం, మిర్యాలగూడెం ఆర్.డి.ఓ. శ్రీ హబీబుద్దీన్, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ నరసింహ ఈ సమావేశానికి హాజరయ్యారు.

రావులపెంట గ్రామంలో హౌసింగ్ కాలనీ

నల్గొండ, సెప్టెంబర్ 26— మిర్యాలగూడెం సమితికి చెందిన రావులపెంట గ్రామంలో హౌసింగ్ కాలనీకి జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. సుబ్బయ్య ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. 65 వేల రూపాయల ఖర్చుతో ఈ కాలనీలో 37 గృహాలు నిర్మించారు.

హరిజనులు, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషిచేస్తున్నదని. అయితే కేవలం ప్రభుత్వం సహాయం పైననే వారు ఆధారపడరాదని జిల్లా కలెక్టర్ ఉద్బోధించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ సీతారామరెడ్డి తొలుత సభికులకు స్వాగతం చెప్పారు.

అంతకుముందు మిర్యాలగూడెంలో పథకగ్రామం నేకరణ నిమిత్తం జరిగిన ఒక సమావేశంలో, ఆయకట్టులేని ప్రాంతాలలో పంపిణీ చేయడానికి 50 లారీల పథకగ్రామాన్ని ఉచితంగా ఇవ్వడానికి గ్రామస్థులు, పర్సంట్‌లు వాగ్దానంచేశారు.

సావర్లకోటలో జూనియర్ కాలేజీ

అక్టోబర్ రెండవ తేదీన ఆర్థిక మంత్రిచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, సెప్టెంబర్ 26— సామర్లకోటలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను 1972-73 విద్యా సంవత్సరంనుంచి జూనియర్ కాలేజిగా అప్‌గ్రేడు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది.

రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్ గౌరవ అధ్యక్షులుగా, స్థానిక పౌరులతో కళాశాల కమిటీని ఏర్పాటుచేశారు.

ఆర్థిక మంత్రి శ్రీ అనగాని భగవంతరావు అక్టోబర్ రెండవ తేదీన ఈ కళాశాలను ప్రారంభిస్తారు. విద్యా శాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి అధ్యక్షత వహిస్తారు.

"పెట్టుబడి విలువపై ఇళ్ళపన్నులు పెంచరాదు"

రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, సెప్టెంబరు 26—ప్రస్తుతం వాడుకలో వున్నట్టుగానే ఇళ్ళ పన్నులను అద్దె విలువపైననే వసూలు చేయాలని, ప్రజలు కరవు కాటకాలతోబాధపడుతున్నందువల్ల పెట్టుబడి విలువపై ఇళ్ళ పన్నులను పెంచరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ నేడు అత్యవసరంగా సమావేశమై తీర్మానించింది.

ఈ సమావేశానికి చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

ప్రతి 400 కుటుంబాలకు ఒక చౌక డిపో

చౌక దుకాణాల్ద్వారా ఆహార సంస్థ నియ్యాన్ని కిలో రూపాయి చొప్పున పనయి చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో తీర్మానించారు. చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

ప్రతి 400 కుటుంబాలకు ఒక చౌకధరల దుకాణాన్ని ఏర్పాటుచేయాలని. కోపరేటివ్ సంస్థలుకాని, సూపర్‌బజార్‌కాని ఈ దుకాణాలను నిర్వహించాలని కౌన్సిల్ కోరింది.

ప్రజలనుంచి విరాళాలు సేకరించి రాజమండ్రి మునిసిపాలిటీ శత జయంత్యుత్సవాలను నిర్వహించడానికి. ఆదికవి 'నన్నయ్య' విగ్రహాన్ని నెలకొల్పడానికి, కౌన్సిల్ హాలులో మాజీ చైర్మన్‌ల చిత్రపటాలు ఆవిష్కరించడానికి కౌన్సిల్ తీర్మానించింది.

పొందూరువద్ద కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సా శిబిరం

శ్రీకాకుళం, సెప్టెంబర్ 26— కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సా శిబిరానికి పేర్ మహమ్మద్ ఖురం సమితి అధ్యక్షులు శ్రీ టి. అక్కల నాయుడు ప్రారంభోత్సవంచేస్తూ, ముగ్గురు పిల్లలు వున్నవారు శస్త్రచికిత్స చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శిబిర అధికారి డాక్టర్ పి. జగ్గారావు మాట్లాడుతూ, కుటుంబ నియంత్రణ పద్ధతులను వివరించారు. 88 మంది ఇంతవరకు తమ పేర్లు నమోదు చేయించుకొన్నట్టు చెప్పడం దాడు.

పథకం ప్రిన్సిపాల్ శ్రీ డి. సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

శ్రీ పి. సూర్యనారాయణ. శ్రీ ఎం. శ్రీరాములు, ఇతరులు సభలో ప్రసంగించారు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 — ఎరువుల ఉత్పత్తిలో పీడ్‌స్టాక్‌గా వినియోగించే నూనెపైన ఎక్సైజ్ సుంకం రద్దు చేయాలని కేంద్రం విజ్ఞప్తి చేసింది.

ఇందనపు నూనెపై సుంకం టన్నుకు రు. 113 చొ పనూలు చేస్తూ వుండేవారు.

తూర్పు గోదావరి రైతులకు 110.50 లక్షల ఋణం

విత్తనాలు, ఎరువులు, మందుల కొనుగోలుకు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, సెప్టెంబర్ 26— విత్తనాల కొనుగోలుకు స్వల్పకాలిక ఋణాల కింద రు. 75 లక్షలు, ఎరువుల కొనుగోలుకు రు. 30 లక్షలు, క్రిమిసంహారక మందులకు రు.5.50 లక్షలను రాబి పంటకు తూర్పు గోదావరి రైతులకు కేటాయించినట్టు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ సీనియర్ జాయింట్ డైరెక్టరు శ్రీ వడ్డె రామారావు తెలియజేశారు.

జిల్లాలోని వ్యవసాయ కార్యకలాపాలను పరిశీలించేందుకు పర్యటిస్తున్న ఆయన మొన్న సామర్లకోట సమితికి చెందిన ఉండూరులో జరిగిన రైతుల సమావేశంలో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని చెప్పారు.

రాబి కార్యక్రమంగా రెండవ పంట కాలంలో ఈ జిల్లలో 1జి ఏభై అయిదు వేల ఎకరాలలో అధిక రాబడిని ఇచ్చే వరి వంగడాలను వేయనున్నట్టు కూడా శ్రీ రామారావు తెలియచేశారు.

హెక్టారు (రెండున్నర ఎకరాలు) కు మూడుసంచులకు కలిపి సాలుకు 11 టన్నులను పండించే ప్రదర్శన క్షేత్రానికి అయిదు వందలను, హెక్టారుకు సాలుకు రెండుపంటలకు కలిపి తొమ్మిది టన్నులను పండించే ప్రదర్శన క్షేత్రానికి నాలుగువందల రూపాయలను ప్రభుత్వం ఖర్చు పెడుతున్నట్టు ఆయన తెలిపారు. ఎంతో అధునిక వ్యవసాయ పద్ధతులను ఈ క్షేత్రాలలో ప్రదర్శిస్తున్నట్టు కూడా సీనియర్ జాయింట్ డైరెక్టరు చెప్పారు.

తూర్పు గోదావరిలో సుమారు 350 గ్రామాలకు చెందిన బోరాలలో 'బి. ఇ. టి. "1001", "1039", "అర్. పి. 5-32", "అర్.పి. 193-1" మొదలైన ముఖ్య-సరికొత్త ధాన్యంరకాలను 801 మినికిట్ ప్లాటులలో ప్రదర్శన కార్యక్రమం కింద పెంచుతున్నట్టు శ్రీ రామారావు వివరించారు.

అల్ ఇండియా రోలింగ్ అగ్రిసీడ్ ప్రైస్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు సహకారంతో ఏర్పాటుచేసిన ఈ "మినికిట్ ప్లాటుల" లక్ష్యం త్వరలోనే విత్తుదలచేయదున్న కొత్త రకం వరిధాన్యాన్ని ప్రదర్శించడమేనని వ్యవసాయ శాఖ సీనియర్ జాయింట్ డైరెక్టరు శ్రీ రామారావు అన్నారు.

లోగడ వరిపైరుకు - ఈ నాటి కొత్త రకాల వరిపైరుకు ఎంతో తేడావున్నదంటూ, ఆ నాటి వంట ఎత్తుగా ఎదిగేది కనుక, పడిపోకుండా వుండేదనుకు దుబ్బుకి మధ్య ఎంతో దూరంవుండేటట్టు నాటేవారమని, మరి ఈ నాటి వరి పైరు చాలా కురచగా వుంటుంది కనుక. ఎంతో దగ్గర దగ్గరగా వరి దుబ్బులు వుంచేటట్టు రైతులు శ్రద్ధ వహించవలసిన అవసరం కలదని ఆయన మనించారు.

సామర్లకోట సమితి మాజీ ప్రెసిడెంట్ శ్రీ చెలికాని వెంకట్రావు సభకు అధ్యక్షత వహించారు.

వ్యవసాయ శాఖ సీనియర్ జాయింట్ డైరెక్టరు శ్రీ వడ్డె రామారావు అంతకు ముందు సామర్లకోట రైతులు శ్రీ కన్నూరి రాములు "అర్. పి. 5-32", జగన్నాథ వరి మినికిట్ ప్రదర్శన క్షేత్రాన్ని, శ్రీ దుద్దుంపూడి రంగారావు "అర్. పి. 5-32", అర్. పి. 193-1", మహారి వరి ప్రదర్శన క్షేత్రాన్ని, శ్రీ విప్పర్ల రామారావు సాంద్ర వ్యవసాయ పథకం చిన్న తరహా ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించారు.

ఉండూరు రైతు శ్రీ పేపకాయల సత్యారావు జాతీయ ప్రదర్శన పడిలోని మొదటి పంట "రత్న" వరి రకాన్నికూడా ఆయన తిలకించారు.

సామర్లకోటలోని "విత్తన అభివృద్ధి ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న కృషికి ఆయన అభినందించారు.

వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కుచ్చర్లపాటి కృష్ణంరాజు, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీయుతులు కె. ఎ. నాయుడు, కె. కోదేశ్వరరావు, గోదే జగన్నాథరావు, ఎం. వి. మార్యారావు, బి. కృష్ణమోహనరావు, ఏ జయరాజ్, ఎస్. శ్రీరామమూర్తి, జె. రాఘవేంద్రరావు, వారణాసి భాస్కరరావు, సామర్లకోట బి. డి. ఓ. శ్రీ వడ్డి చిన్నేశ్వరశర్మ, గ్రామ సేవక శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ యు. సన్యాసిరావు ఎత్తుతులలో జిల్లాలోని వ్యవసాయ కార్యకలాపాల గురించి సీనియర్ జాయింట్ డైరెక్టరు శ్రీ వడ్డె రామారావు తర్పించారు.

భూములు లేనివారి అభివృద్ధికి పథకం

కడపలో మంత్రి బసిరెడ్డిచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, సెప్టెంబర్ 26— బద్వేల్ సమితిలో భూములులేని వారి అభివృద్ధి పథకానికి మంత్రి శ్రీ బసిరెడ్డి నేడిక్కడి ప్రారంభోత్సవం చేస్తూ ఈ ప్రయోగాత్మక పథకాన్ని విజయవంతంచేయాలని సాంఘిక సేవా సంస్థలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ చంద్రమౌళిరెడ్డి స్వాగతోపన్యాసం చేస్తూ 280 కుటుంబాలకు ఉపాధి కల్పించగల ఈ పథకం గురించి వివరించారు.

ఈ పథకానికి కోటి రూపాయలు విరాళంగా ఇచ్చిన పట్టిన జర్మనీ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు.

లైసెన్సులు దొరకక కాకినాడలో రిక్షాడ్రైవర్ల ఇక్కట్లు

కాకినాడ, సెప్టెంబర్ 26— లైసెన్సుల కోసం పెక్కుసార్లు దరఖాస్తులు పెట్టుకున్న డిపార్టుమెంటువారు లైసెన్సులు మంజూరు చేయకుండా, లైసెన్సులు లేని కారణంతో రిక్షావారిని పోలీసులు బాదిస్తున్నారని కాకినాడలోని వెంకటేశ్వర సైకిల్ రిక్షా డ్రైవర్ల సహకార సంస్థ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావుకు ఇటీవల ఇక్కడ జరిగిన ఒక మెమొరాండంలో అర్థించింది.

ఇందుకు ఫలితంగా, సంస్థలోని సభ్యులు తమ రిక్షాలను నిరుపయోగంగా వుంచవలసి వస్తున్నదని, అందువల్ల ప్రైవేటు రిక్షా యజమానులనుంచి రోజుకు మూడు రూపాయల చొప్పున బాడుగకు బండ్లు తీసుకోవలసివస్తున్నదని, ప్రైవేటు యజమానులు ముందుగా ఏభై రూపాయలు చెల్లించాలని పట్టుబడుతున్నారని ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

లైసెన్సులను వెంటనే మంజూరు చేయాలని, రిక్షా బాడుగరేట్లను తగ్గించాలని ఆ మెమొరాండంలో కోరారు.

ఈ సంస్థలో 177 మంది సభ్యులు వున్నారు. వారిలో 113 మంది సభ్యులు ఋణసహాయంతో రిక్షాలు కొనుక్కున్నారు. అయితే వాటికి ఇంకా లైసెన్సులు మంజూరు చేయలేదని తెలుస్తున్నది.

ఆకాశవాణి

విజయవాడ

శుక్రవారం సెప్టెంబర్ 29

ఉ॥ 7.15 గాంధీ మార్గం. 7.25 పన్నాలాల్ ఘోష్: వేణువు. 8.20 హైదరాబాద్ వరె మ॥ 11.45 ఉచ్చతర ప్రాథమిక పాఠశాలను. 12.05 వీణ.వయోలిన్. 12.40 మనిషి - ఆయువు - ప్రసంగం. 1.20 చిత్రతరంగిణి. 1.30 తడుణీమండలి - శ్రీల కార్యక్రమంలో ప్రమదావనం - సీరియల్ నాటిక. 2.10 పర్ హైమ్నూల్స్. సా॥ 5.30 వీణ. వయోలిన్. 6.20 పద్యఏతనం. 6.30 చిత్రతరంగిణి. 7.15 వంటకీమలు కార్యక్రమంలో పుల్ - పెల్లుల్సాగు - ప్రసంగం. 7.45 యువభారతిలో ఫిల్మ్ సంగీతం. 8.00 నడుస్తున్న చరిత్ర. 8.15 ఉదయకళాకారి. 8.30 వైజ్ఞానిక విశేషాలు. 9.15 లలిత సంగీతం. 9.30 రేడియో సంగీత సమ్మేళన్ - మద్రాస్ నుంచి రిలే.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7.15 గాంధీమార్గం. 7.25 సంకీర్తనం. 7.45 గానసుధ. 8.25 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్. మ॥ 11.45 విజయవాడ వరె. 12.05 గానసుధ. 12.20 హిందీపాఠం. 12.40 విజయవాడవరె. 1.10 చిత్రసీమ. 1.30 విజయవాడ వరె. 2.10 పర్ హైమ్నూల్స్. సా॥ 5.30 విజయవాడ వరె. 6.30 గ్రామసీమలు కార్యక్రమంలో మధురాతి మధురం — రూపకం. 7.14 గ్రామస్థుల రేడియోగోష్ఠి. 7.45 గీత మాలిక. 8.00 నడుస్తున్న చరిత్ర. 8.15 అతిథి నవ్వింది—రూపకం. 8.45 షేక్ హుస్సేన్ సాహెబ్. క్లారినెట్. 9.15 చిత్రసీమ. 9.30 మద్రాస్ వరె.

హైదరాబాద్ — బి

ఉ॥ 7.05 కర్ణాటక సంగీతం. 7.50 రేడియో కళాశాల. 8.25 చిత్రసీమ. 9.00 అజమత్ హుస్సేన్ ఖాన్. మ॥ 2.20 ఫిల్మ్ గానే. 2.30 బహినోన్ కేలియే. సా॥ 5.30 సుగం సంగీత్. 6.40 చైతన్య స్రవంతి. 7.05 లలిత సంగీతం. 7.20 కథా గీతిక. 7.05 మరాఠీ కార్యక్రమం. 8.35 సుగం సంగీత్. 9.30 శాస్త్రీయ సంగీత్. 9.45 చైరంగ్.

మద్రాస్ — ఎ

ఉ॥ 6.35 గాంధీ అంజలి. 7.00 కె. ఎస్. మిత్రా. 7.25 మెల్లిసై. 7.45 పి. ఎస్. వేదాచలం. 9.04 చిత్రగానం. 12.0. టి. ఆర్. సరోజ. 12.50 ఎం. ఎస్. సుబ్బలక్ష్మి. 1.04 శ్రీలకు. 1.30 కె. సింగారం-నాదస్వరం. 2.10 వాద్యగోష్ఠి. 2.30 టి. ఆర్. పరోజ. 2.04 కె. ఆర్. గణపతి: వేణువు. సా॥ 5.04 కె. సింగారం: నాదస్వరం. 5.31 కార్మికుల కార్యక్రమం. 6.30 రేడియో రిపోర్టు. 6.45 చిత్రగానం. 7.30 వ్యవసాయదారులకు. 8.04 నాటిక. 8.20 ప్రసంగం. 8.45 రేడియో న్యూస్‌రీల్. 9.15 కె. బి సుందరాంబాల్. 9.30 రేడియో ఎంగీత సమ్మేళన్.

మద్రాస్—బి

ఉ॥ 7.25 యూనివర్సిటీ అప్‌డి ఎయిర్. 7.45 సంగీత మంజరి: బెంగుళూర్ రమణి అయ్యాల్. మ॥ 12.50 మద్రాస్ ఎ వరె. సా॥ 6.30 పద్యఏరపం. 7.15 కాలింగ్ ది యూత్. 8.15 కవిలోక: పద్య పఠనం: హిందీ. 8.30 ఇన్నిసై పి. సుశీల. 9.15 స్పాట్‌లైట్. 9.30 పాశ్చాత్య సంగీతం.

★ సినిమా ప్రకటనలు ★

తప్పక చూడండి!

5వ రోజు
ఉత్తమ చిత్ర
మనసు-మాంగల్యం

28వ రోజు
డి.బి.యన్. ప్రొడక్షన్స్
అబ్బాయిగారు-అమ్మాయిగారు

6వ రోజు
పద్మశ్రీ పిక్చర్స్
వింతకాపురం

97వ రోజు
ఉషశ్రీ వారి
మానవుడు-దానవుడు
శోభన్‌బాబు, శారద

పటమట-శ్రీ దుర్గామహాలులో
105వ రోజు
రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
దత్తపు

వర్ధమాన దేశాలకు ప్రత్యేక ద్రవ్య సదుపాయాలు

—వాషింగ్టన్ సమావేశంలో చవాన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, సెప్టెంబరు 26—

"క్రమం 1973 జనవరిలోపలగల రేటీ నుంచి వచ్చే రెండేండ్లలో వర్ధమాన దేశాలకు ప్రపంచద్రవ్య నిధి సంస్థనుంచి "పేపర్ గోల్డ్" (స్పెషల్ డ్రాయింగ్ రైట్స్) నిధులను వినియోగించుకొనే ప్రత్యేక సదుపాయం కల్పించడానికి సత్వరం చర్యలు తీసుకోవా"లని భారత ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడు ప్రపంచ బ్యాంకు ద్రవ్యనిధి సంస్థ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ గట్టిగా కోరారు.

భారత ప్రభుత్వం అల్పాభివృద్ధి, ద్రవ్యవిధానాలు మంత్రి చవాన్ వివరించారు. "పేపర్ గోల్డ్ నిధుల"కు ("ఎస్. డి. ఆర్.") సంబంధించి అనుసరించవలసిన విధానం గురించి ఇప్పటికే ఇష్టాగోష్ఠి చర్చలు జరుగుతున్నట్టు శ్రీ చవాన్ చెప్పారు

ఈ ఏడాది చివరికి ఈ "పేపర్ గోల్డ్ నిధుల" వుంటాయి విషయమై ప్రపంచ ద్రవ్యనిధి సంస్థ లాభనంగా ఒక నిర్ణయం తీసుకోవలసి అవసరమని అభిప్రాయపడుతున్నామని అయన చెప్పారు.

ద్రవ్య వ్యవస్థ సంస్కరణలో భాగంగా ఈ "పేపర్ గోల్డ్" నిధుల వినియోగపు హక్కులు ప్రధానమైన పాత్ర ఏమైనా వున్నదా అన్న విషయమై వివిధ కమిటీలలో సమీపంలో చర్చించవచ్చునని అయన అన్నారు.

ద్రవ్యసంస్థ రిజర్వు నిధులలో చెప్పుకున్నవి చాల అసమంగా వుంటున్నదని అయన అన్నారు.

"సుస్థిరమైన, సమానత్వ" స్వభావంగల ప్రపంచ ద్రవ్య సంస్కరణ అవసరమని శ్రీ చవాన్ అన్నారు. "పేపర్ గోల్డు"ను అదనపు అభివృద్ధి నిధిలో జోడించవలసిన వుంటుందని అయన అన్నారు.

ద్రవ్యమారకం వ్యవస్థలో సంస్కరణలకు, వాణిజ్యం, అభివృద్ధికి మధ్య సంబంధం వుండాలని, కాగా సంపన్నదేశాలు కేవలం సంస్కరణకు, వాణిజ్యానికి మధ్యవున్న సంబంధాన్ని మాత్రమే ధృవపరిచాయని ఆయన పేర్కొన్నారు.

గతంలో చెల్లించవలసిన బుదాలను క్రమపద్ధతిలో చెల్లగిట్టుబడేందుకు కొత్త నిబంధనలు రూపొందించవలసిన అవసరం వున్నదని అయన పండ్ బ్యాంకు గవర్నర్లకు సూచించారు.

విదేశీ సహాయం సమస్య

విదేశీ ఆర్థిక సహాయం పట్ల భారత ప్రభుత్వం విధానం వివరిస్తూ శ్రీ చవాన్ షరతులు లేని సహాయం స్వీకరించడానికి ఇండియా ఎప్పుడూ సిద్ధంగానే వుంటూ వచ్చినదని అన్నారు.

"విదేశీ సహాయంపై ఆధారపడే స్థితి జాతీయ ఆర్థిక జీవితంలో ఒక అనవాయితీ కాదన్నదే తమ విధానమని అయన చెప్పారు.

అందుకనే ఇండియా ప్రణాళికలలో స్వయం పోషణం. స్వీయాభివృద్ధిపైనే ఎక్కువగా నొక్కి చెప్పడం జరుగుతున్నదని శ్రీ చవాన్ అన్నారు.

బీడీ కార్మికులకు ఒకేవిధమైన వేతనం

దక్షిణ రాష్ట్రాల యూనియన్ విజ్ఞప్తి

మంగళూరు, సెప్టెంబరు 26 — మధ్య ఇతర సమీప ప్రదేశాల దక్షిణ ప్రాంతం బీడీ కార్మికుల మహాసభ డిసెంబర్ ఆరవ తేదీని తమ కోరికల దినంగా పాటించడానికి నిశ్చయించింది.

రెండు రోజులపాటు జరిగిన ఈ మహాసభకు కేరళ, మైసూరు, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి నూరు మందికి పైగా ప్రతినిధులు హాజరైనారు.

తొమ్మిది అంశాలతో కూడిన కోరికల ప్రణాళికను, దాన్ని సాధించడానికి అనుసరించదగు సమష్టి కార్యక్రమాన్ని ఈ మహాసభ ఆమోదించింది.

నాలు రాష్ట్రాలలో బీడీ కార్మికులకు ఒకే విధమైన వేతనాలు చెల్లించాలని, ప్రతిపెయ్యి బీడీలకు అయిదున్నర రూపాయల చొప్పున వేతనం పుండాలని, జీవన వ్యయసూచికలో కనువుభత్యాన్ని తొడించాలని. అద కూలీలకు ప్రసూతి శెలవు, నగదు సౌకర్యాన్ని కల్పించాలని, 8.33 శాతం చొప్పున బోనస్ చెల్లించాలని ఈ మహాసభ కోరింది.

దక్షిణ ప్రాంతం బీడీ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ సూర్యనారాయణరావు (కర్ణాటక) ఎన్నికయినారు. శ్రీ ఎన్. ప్రసాదరావు (ఆంధ్రప్రదేశ్) ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు. శ్రీ సి. కన్నన్ (కేరళ), శ్రీ వి. కన్నన్ (తమిళనాడు) ప్రధాన, సహాయ కార్యదర్శులుగా ఎన్నికైనారు.

"శుష్క వాదాలు మాని, ప్రజాసేవ చేయండి"

షేక్ అబ్దుల్లాకు కాంగ్రెస్ ప్రెసిడెంట్ విజ్ఞప్తి

శ్రీనగర్, సెప్టెంబర్ 26—

షేక్ అబ్దుల్లా "నిరుపయోగమైన వాదాలను" మానుకుని, ప్రజలకు సేవచేసేందుకు "జాతీయతా ప్రవంతి"లో కలిసిపోవలసిందిగా కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ శంకర్‌దయాళ్ శర్మ నిన్న విజ్ఞప్తిచేశారు.

ఇక్కడ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సభలో మాట్లాడుతూ శ్రీ శర్మ పై మాటన చేశారు.

బంగ్లాదేశ్‌కు, కాశ్మీర్‌కు మధ్య పోలికలు తేవడానికి కొందరు ప్రయత్నించడాన్ని ఆయన గర్హించారు.

బంగ్లాదేశ్‌ను 22 వత్తిపు పాకిస్తాన్ చుట్టుముట్టి సైనిక నియంత్రణ్యం సాయంతో దారుణంగా దోచుకున్నారని, 25 ఏండ్లపాటు ప్రజలకు మానవ, ప్రజాస్వామిక హక్కులు నిరాకరించారని శ్రీ శర్మ అన్నారు.

కాగా, కాశ్మీర్‌లో పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నమైనదని. ఇక్కడ చేసే అప్పులో 90 శాతం కేంద్రమే భరిస్తున్నదని, ఇదే రెండింటి మధ్య మౌలికమైన తేడా అని శ్రీ శర్మ పేర్కొన్నారు.

ఇండియాలో ప్రతివారికి దాన స్వేచ్ఛ వున్నదని. "ప్రజాధనం దుర్వినియోగంతో మాత్రం"నే ఏమీచేయాలని అన్నారు.

కాశ్మీర్ ప్రజలకు ఒకానొక శక్తిమంతమైన నాయకత్వం వహించిన షేక్ అబ్దుల్లా తిరిగి ముందుకు వచ్చి, ప్రజాసేవలో పాల్గొనాలని శ్రీ శర్మ అన్నారు.

కాశ్మీర్‌లో పాకిస్తాన్‌నుంచి విముక్తి చేయబడ్డ ప్రాంతాలనుంచి ఇండియాసేనలు ఉపసంహరించబోవడంలేదని, పాకిస్తాన్‌తో మైత్రి పెరుగుతుందని, కాని కాశ్మీర్ మాత్రం ఇండియాలో అంతర్భాగంగానే వుండగలదని శ్రీ శర్మ అన్నారు.

సేనల ఉపసంహరణ విషయమై త్వరలోనే పాకిస్తాన్‌తో సంధి కుదరగలదన్న ఆశాభావం వ్యక్తంచేశారు.

ఇదే సభలో ముఖ్యమంత్రి శ్రీ సయీద్ మీర్ కాశీమ్ మాట్లాడుతూ, ఇండియా నుంచి కాశ్మీర్‌ను వేరుచేయాలని. దానిని పాకిస్తాన్‌తో విలీనం చేయాలని తలపోస్తున్నవారు తెలివి తక్కువ ఆలోచనలో వున్నారని చెప్పవలసి వుంటుందని అన్నారు.

దేశంలో ఇతర రాష్ట్రాలలో మాదిరే కాశ్మీర్‌లో కూడా "ప్రజాస్వామ్యం ప్రేళ్ళూని కొనివున్నద"ని ఆయన అన్నారు.

హుబ్లీ సమీపాన గూడ్సు రైలుకు ప్రమాదం.

హుబ్లీ, సెప్టెంబర్ 26 — మొన్న ఇక్కడికి సుమారు 130 కిలోమీటర్ల దూరంలో బెల్గాం—మిరాజ్ సెక్షన్‌లోగల ఏక్పురా, గోకాక్ స్టేషన్‌ల మధ్య ఒక గుడ్సు ఇండికి ప్రమాదం సంభవించగా 17 వ్యాగన్‌లు పట్టాలను తప్పిపోయినట్టు అధికార ప్రకటన ద్వారా తెలియవచ్చింది.

హుబ్లీ నుంచి రైల్వేం ఉన్నభారి కాదు లతో రెండు ప్యాసెంజర్ రైళ్ళు హుటాహుటిని ప్రమాదం జరిగిన ప్రదేశానికి వెళ్ళాయి. ఈ ప్రమాదం కారణంగా పరాసరి రైళ్ళ రాకపోకలకు 18 గంటలపైగా అంతరాయం కలిగింది.

విపణివీధి

విజయవాడ

విజయవాడ, సెప్టెంబర్ 26—

బులియన్ మార్కెట్

పెండి 1 కి. గ్రా.	506.00
పెండి 10 గ్రా.	5.10

కొబ్బరి రాయలు (1000)

విజయవాడలో	470.00
పాలకొల్లులో	430.00
అమలాపురంలో	450.00

ధాన్యం

అక్కుపట్టు	100 కి. గ్రా.	81.33
నెంబర్లు		94.66

బియ్యం

అక్కుపట్టు	100 కి. గ్రా.	124.00
నెంబర్లు		149.00

అపరాలు

కందులు		150.00
మినుములు	(కొత్తవి)	212.00
పెసలు		165.00
శనగలు		128.00
వేరుశనగపాయ		—
వేరుశనగ పప్పు		—
వేరుశనగ నూనె		500.00
ఆనియాలు		162.50

"భద్రతా సంఘంలో జపాన్‌కు శాశ్వత సభ్యత్వ మివ్వాలి"

జనరల్ అసెంబ్లీ సమావేశంలో అమెరికా విదేశాంగ మంత్రి విలియమ్ రాజర్స్ సూచన

న్యూయార్క్, సెప్టెంబర్ 26—

భద్రతా సంఘంలో జపాన్‌కు శాశ్వత సభ్యత్వ మివ్వాలని అమెరికా అభిప్రాయపడుతున్నట్టు విదేశాంగ మంత్రి విలియమ్ రాజర్స్ పేర్కొన్నారు.

సమితి వ్యవస్థలో మార్పులరుగగల అవకాశాలను గురించి జనరల్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ సమితి పనితీరు మెరుగుగా జరిగేటు దానికి, వాస్తవ దృక్పథంతో వుండడానికి కొన్ని మార్పులు జరగవలసిన అవసరం కలదని అయన అన్నారు.

భద్రతా సంఘం ప్రాబల్యాన్ని, అధికారాన్ని కాపాడడానికి, ప్రస్తుతంవున్న శాశ్వత సభ్యదేశాలు అయిదుగాక ఇతర దేశాలకు కూడా శాశ్వత సభ్యత్వం కల్పించాలని అమెరికా అభిప్రాయపడినట్టు రాజర్స్ చెప్పారు. ప్రపంచ వ్యవహారాలలో ప్రాముఖ్యతవహిస్తున్న దేశాలు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని. ప్రపంచంలోని ప్రధానమైన దేశాలలో జపాన్ ఒకటని, దానికి భద్రతా సంఘంలో శాశ్వత సభ్యత్వం లేకపోవడం ఒక లోటు అని రాజర్స్ అన్నారు.

లక్నో, సెప్టెంబర్ 26—కొండ జిల్లాలలోను, ముఖ్యమైన మత కేంద్రాలలోను దుర్వినియోగం రద్దుచేయనున్నట్టు వచ్చిన వార్తలను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఖండించింది.

శాసనసభల అధిపతుల స్వర్ణోత్సవ సభ

అక్టోబర్ అయిదవ తేదీన మద్రాసులో ప్రారంభం

మద్రాసు, సెప్టెంబర్ 26— శాసనసభల అధిపతుల స్వర్ణోత్సవ మహాసభ ఇక్కడ అక్టోబర్ అయిదు, ఏడు తేదీల మధ్య జరుగుతుంది. లోకసభ స్పీకర్ శ్రీ జి. ఎస్. ఢిల్లాన్ ఈ మహాసభకు అధ్యక్షత వహిస్తారు.

తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ శ్రీ కె. ఎ. మదియళగన్ నిన్న పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మొత్తం దేశంలో పార్లమెంటరీ విధానాలు ఒకే విధంగా వుండేటట్టు చూడడం ఈ మహాసభ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

మొత్తం 31 శాసనసభల నుంచి దాదాపు 60 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరు కాగలరని భావిస్తున్నారు. అక్టోబరు నాల్గవతేదీన శాసనసభల కార్యదర్శుల సమావేశం ముందుగా జరుగుతుంది.

శ్రీవేంకటేశ్వర సాహిత్యపదావళి.
(రిజిష్టర్డు)
కె. వి. పాలెం. నెం. 7 కి సొల్యూషన్.
(1) పెళ్ళికాంబాలం (2) చిన్న కోడలు
(3) దత్త శ్రీయాళ (4) అగ్గిరాముడు.
నెం. 8 లో రు. 4,000/-లు గెలుపొందండి.
వివరములు నేడే 6-10-72 ఆంధ్రజ్యోతి (పీక్లీ) చూడండి.

Raka PENS & BALL PENS
Manufacturers
ASHOK TRADING CO.
35A, BOMBAY TIMBER MARKET, GRAY ROAD, BOMBAY-19

సుస్వాగతం

డా॥ జి. వీరభద్రరావుగారు

వెల్లియం, హాలెండు ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు కలిసి నిర్వహించిన ఇంటర్ నేషనల్ కోర్సులో విద్యాభ్యాసం సాగించి M. P. H. మాస్టర్సు డిగ్రీని విజయవంతంగా స్వీకరించి, ప్రాన్సు యూనివర్సిటీలో తర్ఫీదుపొందారు. నెదర్లాండ్సులో కంటి వ్యాధులను గురించి ప్రత్యేక శిక్షణపొంది, ఇంగ్లండు, స్విట్జర్లాండు, జర్మనీ, నార్వే, స్వీడన్, డెన్మార్క్ మొదలైన దేశాలలో ప్రఖ్యాతమైన వైద్యాలయాలు దర్శించి, తమ సేవ చేసుకోవడానికి మాతృదేశానికి 27-9-72 వ తేదీ ఉదయం 7-15 సమయములకు గన్నవరం విమానాశ్రయంలో దిగి, ఎలూరు స్వగృహమునకు విచ్చేస్తున్న శుభ సమయంలో భార్యా బిడ్డలు, తల్లిదండ్రులు, సోదరులు, ఇతర కుటుంబ సభ్యులు, మిత్రులు, లయన్సు, రోటరీవారు సుస్వాగతం.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 58 వ జన్మదినోత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్ 26— మాజీ మంత్రి, శాసనసభ్యుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 58 వ జన్మదినోత్సవం సెప్టెంబర్ 27 వ తేదీన పనంగా జరపడానికి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి అధ్యక్షతన ఒక ఆహ్వాన సంఘం ఏర్పడింది.

శ్రీ కొండా లక్ష్మణ్ నివాసగృహం "జలదృశ్యం"లో ఆ రోజు సాయంత్రం అయిదు గంటలకు జన్మదినోత్సవాన్ని నిర్వహించడానికి కమిటీ నిశ్చయించింది.

జాతీయ స్థాయిలో ఆరోగ్య పథకం: రాష్ట్రాల సమ్మతి

1972 చివరికి 29 ప్రయోగ పథకాల అమలుకు కేంద్ర మంత్రిత్వశాఖ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26—

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ గ్రామీణ ప్రాంతాలకు రూపొందించిన "జాతీయ ఆరోగ్య పథకా"న్ని రాష్ట్రాలు ఆమోదించినట్టు కేంద్ర సహాయ మంత్రి ప్రొఫెసర్ చటోపాధ్యాయ నిన్న ఇక్కడ తెలిపారు.

మంత్రిత్వ శాఖ ఈ ఏడాది లోపుగా 29 ప్రయోగ పథకాలను రాష్ట్రాలలో అమలు జరుపనున్నట్టు ఆయన తెలిపారు.

స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కేంద్ర పథకంలో కొన్ని సవరణలు మాత్రం రాష్ట్రాలు సూచించినట్టు మంత్రి చెప్పారు. ఈ మేరకు వివరాలు రూపొందించే స్వేచ్ఛ రాష్ట్రాలకు వుండగలదని ఆయన అన్నారు.

1975 చివరికి ఈ కేంద్ర పథకం దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చేటట్టుగా వివరాలు రూపొందించేందుకు త్వరలో రాష్ట్రాల ఆరోగ్య శాఖ మంత్రుల సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు శ్రీ చటోపాధ్యాయ చెప్పారు.

ఆధునిక వైద్య వ్యవస్థలో ప్రజాబాహుళ్యానికి సౌకర్యాలు ఓనకూడే వరకు ఈ "జాతీయ ఆరోగ్య పథకం" కేవలం శాస్త్రీయ పద్ధతిగా వుండగలదని ఆయన అన్నారు.

ఈనాడు పట్టభద్రులైన వైద్యులు గ్రామాలకు వెళ్ళగోడంలేదని. అందువల్ల భారతీయ వైద్యం, హోమియోపతులకు చెందిన నిష్ణాంతులు, రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్స్‌ను ఈ పథకంలో చేర్చుతున్నట్టు ఆయన తెలిపారు.

ఇండియాలో పోలియో వాక్సిన్ తయారు

బొంబాయిసంస్థ విశిష్టకృషి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26—ఇండియాలో మొట్టమొదటి సారిగా బొంబాయి హాఫ్‌కిన్స్ సంస్థలో పోలియో వ్యాక్సిన్‌ను తయారు చేయడం జరిగింది.

ఇప్పటివరకు మన దేశానికి సోవియెట్ యూనియన్, యుగోస్లావియాలనుంచి వాక్సిన్ దిగుమతి చేసుకుంటున్నాము. ఇండియాలో తయారయ్యే పోలియో వాక్సిన్ మన ఈ సంవత్సరాంతంలోగా మార్కెటుకు విడుదల చేస్తారు.

ఆసియాలో పోలియోవాక్సిన్ తయారుచేసిన దేశాలలో ఇండియా రెండవది. మొదటిదేశం జపాన్.

వెయిట్ లిఫ్టింగ్‌లో కొత్త జాతీయ రికార్డు

బీహార్ వార్షిక పోటీలలో దత్తా ప్రతిభ

కతిహార్, సెప్టెంబరు 26—

నాలుగవ వార్షిక బీహార్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో జమ్షెడ్పూర్‌కు చెందిన ఎస్. దత్తా జూనియర్స్ ప్రెస్ లిఫ్టింగ్ పోటీలో మొన్న జాతీయ రికార్డును అధిగమించారు.

ఇతడు 90 కె. జి.ల బరువును ఎత్తాడు. లోగడ ఢిల్లీకి చెందిన ఎస్. దత్తా 85 కిలోల కొట్టిన రికార్డునుమించి రెండున్నర కె.జి.ల ఎక్కువ బరువును ఎత్తాడు.

ఇరాన్‌కు చెందిన జాన్ క్లబ్ కాక, పట్నా ఖన్నా, సింగపూర్ జట్లు ఈ పోటీలలో పాల్గొంటున్నాయి.

చదరంగం పోటీలు

చదరంగం బ్లిట్జ్ పోటీలలో ఐదు రౌండ్‌లకు 17 పాయింట్స్, రెండు వాయిదా గేమ్‌లతో ఏడవ రౌండ్‌లో వున్నది. ఏడవ రౌండ్ మ్యాచ్‌లో గ్రోవ్‌పై 2.0 అధిక్యతతో వున్నది. అరెంటీనా 13.5 పాయింట్స్‌లో వున్నది. ఇంకా మూడు గేమ్‌లు పూర్తిచేయవలసి వున్నది.

డి. సి. ఎమ్. ఫుట్‌బాల్ పోటీలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26—డి. సి. ఎం ఫుట్‌బాల్ పోటీలు రేపు ఇక్కడ ప్రారంభం కానున్నాయి.

ఈ పోటీలలో మూడు ఏడేడు జట్లు పాల్గొంటున్నాయి.

అణ్వస్త్రాల కంట్రోల్ ఒప్పందం

అమెరికా ప్రతినిధుల సభ ఆమోదం

వాషింగ్టన్, సెప్టెంబర్ 26—అణ్వస్త్రాల కంట్రోల్‌కు సంబంధించి అమెరికా, రష్యా మధ్య కుదిరిన తాత్కాలిక ఒప్పందానికి అమెరికా ప్రతినిధుల సభ ఆమోదించింది.

ఆదివారం మే లో మాస్కోలో సంతకాలు జరిగిన ఈ ఒప్పందాన్ని రెండు దేశాల శాసనసభలు క్రమేణ నెనేటు ఆమోదించింది. ఈ ఒప్పందం అయిదేళ్ళపాటు అమలులో వుంటుంది.

తల నొప్పా?
అనాసిన్
నొప్పి నివారణకు మేలైనది. ఎందువలనంటే అది బలీయమైనది మరియు సురక్షితమైనది.
జలుబు మరియు ఫ్లూ వలన కలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి, కండరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.
అనాసిన్
భారతదేశపు
ఎక్కువ అమ్మబడుతున్న నొప్పి నివారిణి
Regd. User of TM: Geoffrey Manners & Co., Ltd.

పూర్వము-ఒక టెక్నీషియన్—
ఉద్యోగి అయిన శ్రీ మల్హోత్రా తాను
విజయవంతంగా ఒక చిన్న తరహా
పారిశ్రామిక వేత్తగా ప్రఖ్యాతి
పొందాడంటే.....

ఆ ప్రతిష్ఠ హెచ్ (భోపాల్)దే

హెచ్ (భోపాల్) సామాన్యుని జీవితంతో గాఢంగా సంబంధం కలిగియున్నది.
శ్రీ మల్హోత్రా మరియు అతని వంటి అనేకమంది ఇతరుల్ని ఉదాహరణకు తీసుకోండి. చిన్న తరహా పరిశ్రమ వేత్తలు కావాలని వారి కోరిక. కాని వారి వద్ద గలది నైపుణ్యం గాని లేక పరిమిత ఆర్థిక సంపత్తి. రెండూ కలిసి ఎప్పుడూ లేవు.
హెచ్ వారి లక్ష్య సాధనలో వారికి సహాయపడ గలిగినది.
హెచ్‌కు దాని విభిన్న ఉత్పత్తుల కోసం అనేక ముడి పదార్థాలు మరియు విభాగాల అవసరం. ఈ అవసరాలను తీర్చుటకై దేశంలోని వివిధ భాగాలలో సుమారు 800 సరఫరాదార్లను పెంపొందించుటలో దోహద పడింది. దీనికి తోడు భోపాలులో ఫ్యాక్టరీ దుట్టు ప్రక్కల 30 సహాయక సంస్థలు పైగా నెలకొల్పబడినవి, ఇంకా 26 నెలకొల్పబడు ప్రక్రియలో యున్నవి. సహాయక సంస్థలలో 50% హెచ్ మాజీ ఉద్యోగుల యాజమాన్యం లోనివే. వారిలో శ్రీ మల్హోత్రా ఒకరు.
ఈ చిన్న తరహా పరిశ్రమలకు సహాయపడుటకు, హెచ్ చే సమకూర్చబడిన సదుపాయములలో పరీక్షా సదుపాయముల వంటి ఉచిత సాంకేతిక సహాయం, సంస్థ పద్దనే తనిఖీ సదుపాయం, ముడి పదార్థాల సరఫరా, విభాగాల తయారీకోసం ప్రత్యేక ఉపకరణాలు సమకూర్చుట, కట్టు లేక సాంకేతిక సిబ్బందికి ఉచిత శిక్షణ నివ్వటం వగైరాలు గలవు.

హెచ్
హెచ్ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్
భోపాల్
(ఎ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండర్‌టేకింగ్)
JAISONS-2263-TEL.

దక్షిణ మధ్య రైల్వే
వర్క్సు బ్రాంచి, విజయవాడ డివిజన్.
టెండరు నోటీసు నెం. 287.

దిగువ తెలియపర్చబడిన పనికొరకు సీలువేసిన టెండర్లు 23-10-72 తేదీ గం. 15.00 ల వరకు దిగువ సంతకము దారునిచే కోరబడుచున్నవి.

వ. నెం.	పనియొక్క పేరు	సుమారు మొత్తం	సుమారు విలువ	ఎర్నెస్టు మనీ
		CUM	రూ.	రూ.
287.	గట్టిని మరియు మన్నికఅయిన 40mm గేజ్‌స్టోన్ బాలస్ట్ (4.788 CUM) సప్లయిచేసి విజయవాడ డివిజన్‌లోని విజయవాడ - బాల్తేరు సెక్షన్‌లో రేగుపాలెం మరియు యలమంచిలి స్టేషన్ మధ్య డౌన్‌లైనుపై కి.మీ. 714 నుంచి 722/4 వరకు ట్రాక్ వెండ్ డిసిస్టాకింగ్ చేయుట మరియు డౌన్‌లైన్‌పై కి.మీ. 718 నుంచి 720 మరియు కి.మీ 725 నుంచి 728 ల మధ్య డిపాక్టు పిట్టింగ్‌గా క్రెయినింగ్ బాడ్ కొరకు 3.025 cum యలమంచిలి వద్ద స్టాకింగ్ చేయుట	813	1,58,000	3,950

టెండర్లు దిగువ సంతకందారుని కార్యాలయములో ఆఫీసు వారి పని పారములో వున్నవి దాఖలుచేయాలి. అందులోగాను ప్రతి పారమునకు రు.10/-లు (వాపసు ఇవ్వబడును) నగదుగా. పోస్టల్ ఆర్డర్, సిక్యూరిటీ రేటా డివిజనల్ కాషియరు (పే) విజయవాడ రేటా పరిణామ చర్యలకై బ్యాంకు గ్యారంటీ అయినా చెల్లించి. అందుబాటు పొందిన నగదు రసీదు. టెండరు పారముల కొరకు పెట్టుకొనే అభ్యర్థనను జతపరచి జతపరచని దాఖలుచేసే 20-10-72వ తేదీ వరకు టెండరు ఫారములు దొరకబడును. టెండరు పారముల కొరకు పెట్టుకొనే అభ్యర్థన పత్రములో పెట్టవలసిన వివరాలు పూర్తి చిరునామా తెలియజేయాలి. టెండరు పారములు 18-10-72వ తేదీ తర్వాత పోస్టుద్వారా పంపుట చేయబడును.

వ్యక్తిగతంగా టెండరు పారములు

ఇచ్చుటకు ఆఖరు తేదీ	21-10-72	11.00 గంటలు
ఎర్నెస్టుమనీ చెల్లించుటకు ఆఖరు తేదీ	21-10-72	10.00 గంటలు
టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేదీ	23-10-72	15.00 గంటలు
టెండర్లు తెరుచుటకు తేదీ మరియు కాలము	23-10-72	15.30 గంటలు

డివిజనల్ సూపరింటెండెంట్

డివిజనల్ ఆఫీసు,
వర్క్సు బ్రాంచి, విజయవాడ.
21-9-1972.

Pub 267/72-73

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor: Narla Venkateswara Rao